THE ANDHRA PATRIKA MADRAS



పంచమ ముద్రణము
వెల రు 4-00
పోస్టేజి రు 0-9 0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

# ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

Regd No M 1118, సంపుటం 37 సంచిక నెం 263 వికృతి సం॥ మార్గశిర బ॥ ప్రథమ సోమవారం 25-12-1950 విడిపత్రిక వెల 1 అణా

# ఢిల్లీ ప్రతిపాదనలను నేపాల్ పూర్తిగా ఆమోదించే అవకాశం

## 'ఏ' అంటే 'ఏటం': 'బి' అంటే 'బాంబు'

### అమెరికాలో అక్షరక్రమబోధన విధానం

వాషింగ్టన్, డిసెంబరు 23 'ఏ' అంటే 'ఏటం'; 'బి' అంటే 'బాంబు'; 'సి' అంటే 'సివిల్ డిఫెన్స్' ఈ విధంగా అమెరికా బాలబాలికలకు పాఠశాలల్లో 'ఏ; బి, సి, డి' అక్షరక్రమాన్ని బోధించడంలో కొత్తపద్ధతిని ఉపాధ్యాయులు అవలంబిస్తున్నారు.

ఏటంబాంబు ప్రయోగించినప్పుడు బాలబాలికలందరూ ధైర్యంగా వుండాలనీ ప్రశాంతంగా రక్షణ కేంద్రాలు చేరుకోవాలనీ, బోర్లగిలపడుకోవాలనీ కరీర భాగా తేలి పైకి కనబడకుండా జాగ్రతగా పూర్తిగా కప్పుకోవాలనీ పాఠాలు చెబుతున్నారు

కొరియా యుద్ధం

## 38-వ అక్షాంశానికి దిగువన కమ్యూనిస్టు సేనల చేరిక

### హుంగ్నామ్ ప్రాంతంలో స్తబ్దత

హుంగ్నామ్, డిసెంబరు 24: తూర్పుకొరియాలో హుంగ్నామ్ రక్షణ వలయంలోని అమెరికా పదవ సైన్యదళంపై కమ్యూనిస్టు బలాల ఒత్తిడి నేడు తగ్గింది

రాత్రి సమయంలో 100 మంది కన్న తక్కువ ఉత్తర కొరియా సైనికులు చేసిన దాడిని అమెరికా సైన్యం శతఘ్నుల సహాయంతో విజయవంతంగా ప్రతిఘటించింది

నిర్విరామంగా సాగిస్తున్న శతఘ్ని కాల్పులు యుద్ధనాదాలు, యుద్ధనినాదాలు కూడుల భయితంగానే కమ్యూనిస్టుల ఒత్తిడి తగ్గినట్లు ఇక్కడి సైన్యాధికారులు విశ్వసిస్తున్నారు

యుద్ధరంగానికి దూరంగా కమ్యూనిస్టు సైన్యాల మోహరణ జరుగుతూఉండవచ్చునని ఆ అధికారులు చెబుతున్నారు.

హుంగ్రామ్ ప్రాంతించుటూ హెచ్ఆర్ఆయి

3-వ పేజీ చూడుడు

### ఉగ్రరాజ్యచతుష్టయ సమావేశం

మాస్కో రాజకీయవర్గాల అభిప్రాయం

మాస్కో, డిసెంబరు 23: అగ్రరాజ్య చతుష్టయ పరిశీలకుల సమావేశం విషయంలో పశ్చిమ మిత్రదేశాలు రష్యాకు చేసిన ప్రతిపాదనల వల్ల ప్రయోజనం చేకూరవచ్చునని ఇక్కడి రాజకీయవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

## 'భారత దేశానికి అమెరికా ఆహార ధాన్యాలు అందించి సహాయపడాలి'

### అమెరికన్ శాసనసభకో తానొక ప్రతిపాదన చేయబోతున్నట్లు రిపబ్లికన్ సెనేటర్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబరు 23 "ప్రజాస్వామ్యానికి సంబంధించి సంతోషకరమైన ఇండియా అసియాకు గుండెకాయ లాంటిదని చెప్పాలి ఇండియా జనాభా 35 కోట్లు కమ్యూనిస్టుచైనాకు దీటుగా ఉన్నది ఆసియా వ్యవహారాల్లో స్వతంత్ర దృక్పథాన్ని చూపటంలో చైనా కన్నా ఇండియాకే ఎక్కువ ప్రాముఖ్యత ఉన్నది ఇప్పుడు కమ్యూనిస్టు పక్షంలో చైనా ప్రదర్శిస్తున్న చైతన్య విజృంభణను ఇండియా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛల పక్షంలో ప్రదర్శించగలదు అయితే ఇండియా ఆ విధంగా నిలబడటమన్నది ఎక్కువగా మన సహాయంమీద ఆధారపడి ఉన్నది" అని అమెరికన్ కాంగ్రెసు ప్రజా ప్రతినిధుల సభలో ప్రతినిధి జాకబ్ గావిట్స్ నేడు హెచ్చరించాడు

(3 వ పేజీ చూడుడు)

## 'పాకిస్థాన్ సైనికబలాభివృద్ధికి ప్రజల సహకారం తృప్తికరంగా లేదు'

### కాశ్మీర్ సమస్యపై యుద్ధానికి దిగమంటూ ప్రధానమంత్రి లియాఖత్ అలీ ప్రకటన

సిల్హెట్ (తూర్పు పాకిస్థాన్), డిసెంబరు 23 "కాశ్మీర్ సమస్యమీద పాకిస్థాన్ యుద్ధానికి దిగదలచటం లేదు జనవాక్యం ద్వారా న్యాయమైన పరిష్కారం జరగాలని కోరుతున్నది అయితే ఇండియా బలాన్ని ఉపయోగించి కాశ్మీర్‌ని ఆక్రమించటానికి మాత్రం పాకిస్థాన్ అనుమతించదు" అని పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రకటించినట్లు పాకిస్థాన్ ఎసోసియేటెడ్ ప్రెస్ వార్త తెలియ జేస్తున్నది

అల్ప సంఖ్యాకులకు అధిక సంఖ్యాకులతో సమానమైన హక్కులు ఇవ్వబడితేనే, అయితే వారు తాము నివసించే దేశం పట్ల యథార్థమైన శ్రేయస్సుగా పరిగణించాలనీ లియాఖత్ అన్నాడు

ఇస్లాం సిద్ధాంతాలను అనుసరించటంవల్ల పాకిస్థాన్ అభివృద్ధి చెందగలదని ఉద్ఘాటించాడు

వచ్చే సం॥ మంచి పాకిస్థాన్ లో పెరిగే మొత్తం జనాభాలో సగభాగం కో ఆపరేటివ్ సొసైటీల ద్వారా అమ్మబడుతుందని వెల్లడించాడు.

రక్షణ బలాలో చేరవలసి దన్న విజ్ఞులకు తగిన సమాధానం లభించలేదని ఆయన విమర్శించాడు.

## ఈవారం వెలువడనున్న రాజా ప్రకటనపై

### విరాట్‌నగర్ వర్గాల ఆశ

### తాత్కాలికప్రభుత్వంలో నల్గురు మహారాజా ప్రతినిధులకుకూడా స్థానం?

విరాట్‌నగర్, డిసెంబరు 23 నేపాల్ ప్రధాని మోహన్ షంషేర్ జంగ్ ఈవారంలో చేయబోతున్న ప్రకటన దాదాపుగా భారతప్రభుత్వం పంపిన నివేదికమోస్తరే ఉంటుందని ఇక్కడి రాజకీయవర్గాలు భావిస్తున్నారు

కొత్తగా ఏర్పడే తాత్కాలిక ప్రభుత్వంలో ప్రస్తుత ప్రధాని, అతని నలుగురు సహచరులు, మహారాజు త్రిభువన విక్రమ షా నియమించే నలుగురు ప్రజా ప్రతినిధులు ఉంటారని తెలుసున్నది

ప్రధాని పక్షంవారిలో ప్రస్తుత సర్వసేనాని కైసర్ షంషేర్, ప్రస్తుత హోంమంత్రి కేశర్ షంషేర్ విద్యాశాఖామంత్రి విజయ షంషేర్ అని తెలుస్తున్నది ప్రజాప్రతినిధుల్లో నేపాలీ కాంగ్రెసు నాయకుడు బి పి. కోయిరాలా, నేపాల్ లోకసేవక సంఘ నాయకుడు భద్రకాళీ మిశ్రా, నేపాల్ ప్రజా పంచాయత్ నాయకుడు త్రిపురహార్ సింగు, ప్రజాసేవల సర్వసేనాని సువర్ణ షంషేర్ ఉంటారని తెలుస్తున్నది త్రిపురహార్ సింగ్ ఇప్పుడు జైల్లోఉన్నాడు.

కోటతిప్ప మిగిలిన ప్రాంతమంతా ప్రజాసేవల పక్షంలో ఉన్నదట

పశ్చిమ నేపాల్‌లో కాలీహవాజిల్లాలో ఉన్న బహదూర్‌గంజ్ కారాగారాన్ను ప్రజాసైనికులు పట్టుకున్నట్లు వార్త వచ్చినది ఇది ఇండియా సరిహద్దుల్లోఉన్న బర్నీ రైలు స్టేషన్‌కి ఉత్తరంగా ఉన్నది

### ప్రజాసేనల విజయాలు

ఖాట్మండు, డిసెంబరు 23 విరాట్‌నగర్ దగ్గర నేపాలీ ప్రభుత్వ సైనికులకూ, ప్రజాసైనికులకూ జరిగిన పోరాటంలో ప్రజాసైనికులు చాలా ఆయుధాలను పట్టుకున్నారని నేపాలీ కాంగ్రెస్ వర్గాలు తెలియజేస్తున్నారు విరాట్‌నగర్ జిల్లాలో గవర్నర్ దాక్కున్న

### జర్మనీ పునరాయుధ ధారణ

ఫ్రెంచి కమ్యూనిస్టుల నిరసన

పారిస్ డిసెంబరు 23 పశ్చిమ జర్మనీ పునరాయుధ ధారణపట్ల తమ అసంతృప్తి తెలియచేసే నిమిత్తం కమ్యూనిస్టుల ప్రతినిధి వర్గంవారు ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయానికి వెళ్లగా కాని, క్రిస్టమస్ సందర్భంలో ఆ కార్యాలయం మూసివేయబడి ఉన్నది

రాయబార కార్యాలయానికి ఎదురుగా వ్యతిరేక ప్రదర్శన మేమీ జరుగలేదు

స్టాక్ హోమ్ శాంతి అభ్యర్థన పద్ధతి ననుసరించి, జర్మన్ పునరాయుధ ధారణకు విరుద్ధంగా 2 కోట్ల అభ్యర్థన చేసి ఫ్రెంచి పౌరులు సంతకాలు చేయించ డానికి కృషి చేయనున్నట్లు కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది

### జర్మనీ, పశ్చిమ దేశాల నిపుణుల చర్చలు

బోన్ డిసెంబరు 23 అట్లాంటిక్ సైన్యంలో పశ్చిమ జర్మనీ పాల్గొనడంపై పశ్చిమ మిత్రదేశాలతో రాయబారాలు జరిపే జర్మన్ ప్రతినిధులలో పూర్వం కోపెన్‌హేగ్‌లో సైన్యాధిపతిగా పనిచేసిన హాన్స్ స్పీడెల్ మరొక మాజీ జర్మన్ జనరల్ అడాల్ఫ్ హ్యూసింగర్ ఉంటారు

అట్లాంటిక్ సంధి దేశాల నిర్ణయానుసారం జరిగే ఈ సంభాషణలలో ప్రస్తుతం మిత్రదేశాలకు లెయిజాన్ అధికారిగా పనిచేస్తున్న థియోడెల్ బాంక్ జర్మన్ ప్రతినిధులకు నాయకుడుగా వ్యవహరిస్తాడు

ఆ సంభాషణలు జనవరి 8 వ తేదీని ప్రారంభ మౌతాయని తెలుస్తున్నది

## త్రివేణీలో పటేల్ అస్థినిమజ్జనం

—(o)—

గాంధి అస్థికలు తీసుకొని వెళ్లినరథంలోనే ఊరేగింపు

అలహాబాదు, డిసెంబరు 23 త్రివేణీ సంగమంలో వచ్చే శుక్రవారంనాడు నిమజ్జనం నిమిత్తం సర్దార్ పటేల్ అస్థికి తీసికొని మహాత్ముని అస్థికలను ఏ రథంలో తీసుకొని వెళ్లారో ఆ రథంలోనే సర్దార్‌పటేల్ అస్థికలను కూడా త్రివేణీసంగమం వరకూ ఊరేగింపుతో తీసుకొని పోతారు

### ఉత్తరప్రదేశ్ మంత్రుల సమావేశ నిర్ణయం

లక్నో, డిసెంబరు 23 అలహాబాదు త్రివేణీ సంగమంలో ఈ 29 న జరిగే సర్దార్ పటేల్ అస్థికల నిమజ్జన కార్యక్రమానికి వలసిన ఏర్పాట్లనుగురించి ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నిన్న చర్చించింది ఈ క్రతువు సందర్భంలో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, యు పి పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్‌పంత్, యు పి. మంత్రివర్గ సభ్యులు, తదితరులు పాల్గొనగలరని తెలుస్తోంది గంగా యమున, అంతర్వాహిని సరస్వతీనదులు కలిసే ప్రదేశానికి అస్థికలను ఊరేగింపుతో తీసుకొనిపోతారు

## ఈసాలుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమష్టి ఆదాయం

### కోటిన్నరమాత్రమె తరుగు ఆర్థికవేత్తల అంచనా

అలీఘర్, డిసెంబర్ 24: 1950—51 సం॥లో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలన్నిటి ఆదాయాలూ కలిసి 711½ కోట్ల రూపాయలు ఉంటవనీ ఖర్చు 718 కోట్లు ఉంటుందనీ తరుగు కోటిన్నర రూపాయలు ఉంటుందనీ ఇక్కడ జరుగుతున్న అఖిలభారత ఆర్థిక వేత్తల వార్షిక మహాసభలో అందరూ వేయబడ్డది బొంబాయి రిజర్వ్‌బ్యాంక్ ఉద్యోగి డాక్టర్ ఎస్ ఎ. శర్మ ఈ అంశాలను తయారుచేశారు:

ఈ అంచనాలలో కేంద్రం 9 రాష్ట్రాలు 9 కేంద్రపాలిత ప్రాంతాలు, కాశ్మీర్ మినహా మిగిలిన సంస్థాన సమూహాలు, సంస్థానాలు (7) ఉన్నవి జిల్లాబోర్డులు, మునిసిపాల్టీలు, తదితర స్థానికసంస్థలను మినహాయించి దేశం మొత్తపు ప్రభుత్వ ఆదాయవ్యయాలను అందజాబట్టటం ఇప్పుడు సాధ్యపడ్డది. ఇంకా కనుమరుగు 600 సంస్థానాలు ఉన్నందువల్ల ఇది సాధ్యపడలేదు

ఆదాయంలో 80%, అంటే 571 కోట్లు పన్ను ఆదాయాలకు సంబంధించినవి ఇందులో 172 కోట్లు ఆదాయపు పన్ను (వ్యవసాయపు కాకుండా పన్నుతో కలిపి) మీద వస్తుంది

ఖర్చులో 311 కోట్లు, 60 జీ 44%, రక్షణబలాల మీదనూ, 149 కోట్లు, అంటే 21% సాంఘిక కార్యక్రమాలమీదనూ ఖర్చు అవుతున్నవి. రాష్ట్రాల్లో సాంఘిక కార్యక్రమాలకు 124 కోట్లు, రక్షణబలాలమీద 106 కోట్లు ఖర్చు అవుతున్నవి

1950—51 లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం పెట్టుబడులు 225 కోట్లు ఉంటుందనీ, సంస్థానాల సమూహాల ఆర్థిక విలీనీకరణం వల్ల రాష్ట్రాలలో సమతంగా కేంద్ర ఆర్థిక సహాయాన్ని పొందగలవనీ అయితే వాటి ఆర్థిక నిర్వహణ సరిగాలేదనీ ఆయన తెలియచేశాడు.

### ఆరోగ్య పథకాలకు కేంద్ర సహాయం అవసరం

బంగళూరు, డిసెంబరు 23: కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరల్ డాక్టర్ రాజా నేడిక్కడ భారతసంఘ సేవా మహాసభలో మాట్లాడుతూ దేశం అంతటికీ వర్తించే ఆరోగ్యపథకాలను క్రమ్యహీనంగా అంటే కేంద్రసహాయం అవసరమని ఉద్ఘాటించాడు

### తూర్పు జర్మనీనుండి షూట్సు పలాయనం

బెర్లిన్, డిసెంబరు 23 తూర్పు జర్మనీలోని తూరింగియా రాష్ట్రంలో పూర్వం న్యాయశాఖ ఉప మంత్రిగా వ్యవహరించిన డాక్టర్ కాబర్ షూట్సు పశ్చిమ బెర్లిన్‌కు పారిపోయి, అక్రమ మార్గాలనుపట్టి అని అధ్యక్షించినట్లు పశ్చిమ జర్మనీ వార్తా పత్రికల వల్ల తెలుస్తున్నది.

డాక్టర్ షూట్సు తూర్పు జర్మనీ రాజ్యాంగరచనకు రచించిన వారిలో ఒకడు. ఆయన కమ్యూనిస్టుల పాలనాధీన విశ్వ పక్షంలో కూడా సభ్యుడు

### జనరల్ ఐసెన్ హోవర్

సోవియెట్ పత్రిక విమర్శ

మాస్కో, డిసెంబరు 23: సోవియెట్ లిటరరీ గెజెట్ ఈ రోజున జనరల్ డ్వైట్ ఐసెన్ హోవర్‌ను హిట్లర్‌తో పోల్చి విమర్శించింది

పశ్చిమయూరపు సర్వసైన్యాధ్యక్షుడుగా జనరల్ ఐసెన్ హోవర్ నియామకంపై వ్యాఖ్యానిస్తూ, ఈ పత్రిక ఇలా వ్రాసింది: జనరల్ ఐసెన్ హోవర్ కృషి పశ్చిమ యూరపులోని పారామ్య ప్రజానీకానికి హిట్లర్ చర్యలను గుర్తుకు తీసుకొని రాగలదు ఈ అమెరికన్ సైన్యాధికారిని కూడా ప్రజలు అణచివేయగలరు"

## వాలంటీర్లకు విరాట్‌నగర్ గవర్నర్ తిరిగి లొంగుబాటు

### నేపాల్ తూర్పు భాగమంతటా అశాంతి

తోబనీ (తూర్పు బీహారు), డిసెంబరు 24 ఖట్మాండుకు ఆగ్నేయంగా 150 మైళ్ళలో ఉన్న మొరాంగు జిల్లాలోని ప్రధాన పారిశ్రామిక నగరం విరాట్‌నగర్ గవర్నరు నిన్నటిరోజున "ప్రజాసైన్యాలకు" లొంగిపోయాడు అనంతరం తూర్పు నేపాల్ ప్రాంతంలో నేపాల్ కాంగ్రెసు "ప్రజాసైన్యాలు" ప్రభుత్వసైన్యాల సంచలనం గమనించిన వార్తలు వస్తున్నవి ఈ వార్తలవల్ల ఆ ప్రాంతంలో అంతటా అశాంతి నెలకొన్నట్లు గోచరిస్తున్నది

600 మంది సయినికులున్న నేపాల్ ప్రభుత్వ సయినికదళం ఖట్మాండు నుండి విరాట్‌నగరానికు వస్తున్నట్లు ఆ వార్తలలో ఉన్నది విరాట్ నగర్ ముట్టడి ఎత్తివేసి కాంగ్రెసు స్వచ్ఛంద సయినికులు గత 24 గంటలలో అక్కడికి ఉత్తరంగా ఉన్న ధారన్ చేరుకుని, ప్రభుత్వ సయిన్యాల ఆగమనానికై నిరీక్షిస్తున్నారు అక్కడికి ఇంకా 16 మైళ్లు ఉత్తరంగా ఉన్న ధనకూటా కేంద్రంనుండి ప్రభుత్వసహాయ సైన్యాలు రావచ్చునని తెలుస్తున్నది

విరాట్‌నగర్ ముట్టడి ప్రారంభమైనప్పటి నుండి, ఇప్పటివరకు ఇంకా ప్రయాణం చేస్తూనే ఉన్నారు ఈ ఎయిన్యదిళం ఖట్మాండు విరాట్ నగర్‌లకు మధ్యగా ఉన్న భోల్‌పూర్‌కు కూడా ఇంకా చేరుకోలేదని నేపాలీ కాంగ్రెసు వర్గాలవారివల్ల తెలుస్తున్నది

### విరాట్‌నగర్ గవర్నర్ లొంగుబాటు

విరాట్‌నగర్ గవర్నర్ కర్నల్ ఉత్తం విక్రంరాణా నిన్న రాత్రి—ముట్టడి ప్రారంభమయిన 14 వ రోజున—ప్రజాసేనలకు లొంగిపోయినాడని ఇక్కడికి వార్తలు వచ్చినవి. తన ఉద్యోగులతో 2 గంటలపాటు సంప్రదించినతరవాత తన సైనిక లంచరితో నూ కలిసి గవర్నర్ లొంగిపోయినాడట దీని వల్ల పారిశ్రామిక కేంద్రమయిన విరాట్‌నగర్ పూర్తిగా ప్రజాసేనల వశమైనట్లే

స్వచ్ఛంద సయినికుల బాటురకం టాంకు విరాట్‌నగర్ గవర్నర్ భవనపు తూర్పువైపు గోడ భగ్నం చేసిందట ఆ తరువాత గవర్నరు, ఆయన సయినికులు లొంగిపోయేటట్లు ప్రజాసయినికులు చేశారు ఈ విజయం సందర్భంలో మహోత్సవాలు జరపడానికి ప్రజాసయినికులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రజాసయినికుల పెరేడ్‌లో నేపాల్ కాంగ్రెసు నాయకుడు శ్రీ బి పి కోయిరాలా సయినికవందనం స్వీకరిస్తాడని తెలుస్తున్నది ఆయన గవర్నరు భవనంపై కాంగ్రెసు పతాక ప్రతిష్ఠిస్తాడు

గవర్నర్ భవనపుగోడ భగ్నమై ప్రాంగణంలో ప్రజాసైనికులు ప్రవేశించినప్పటికీ ఆ భవనాన్ని వశపరచుకోవడానికి వారు ప్రభుత్వ సైనికులతో తీవ్రమైన పోరాటం జరుపవలసివచ్చినదట గవర్నరు ఆయన అధికారులు ఒక సైనికస్థలిలో ప్రవేశించి, ఆత్మరక్షణ చేసుకోవడానికి ప్రయత్నించారు. గవర్నర్ కుమారులలో ఒకడు గాయపడ్డాడు. మరొకడు స్వచ్ఛంద సైనికుల ధాటికి నిలువలేక పారిపోయిన సైనికులలో ఉన్నాడు

తూర్పు నేపాల్‌లో తూర్పుకొనవున్న ఇలామ్‌జిలాను ప్రజాసైన్యాలు చుట్టుముట్టినట్లు ఇక్కడికి వార్తలు వస్తున్నవి ఈ వార్తలు ధృవపడలేదు

### అమలాపురం ఉపఎన్నిక

సోషలిస్టు పార్టీ అభ్యర్థి తరపున లోహియా ప్రచారం

అమలాపురం, డిసెంబరు 20: సోషలిస్టు పార్టీ అభ్యర్థి డాక్టర్ లోహియా ముద్దూరి అన్నపూర్ణయ్య గారితో ఇక్కడకు ఈ రోజు వచ్చారు ఈ నియోజక వర్గానికి 26 న జరుగబోయే ఉపఎన్నికకు సోషలిస్టు అభ్యర్థిని బలపరచమని కోరుతూ లోహియా బహిరంగ సభల్లో ఉపన్యసించారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 డిసెంబర్ 27 నుంచి జనాభా సూపర్వైజర్లు సమావేశం ఇక్కడ జరుగుతుంది సెన్సస్ కమిషనర్ దీనిని సమావేశపరుస్తున్నాడు శాస్త్రీయ పట్టికలను తయారు చేసే విధి నిర్ణయిస్తారు

WATCH-WORDS FOR

Craftsmanship...

WEST END



పనితనానికి సాంకేతికములు

వెస్టెండ్ వాచీలు ఇండియాలో తెప్పించి అయిదేండ్లకు పైగానుండి అమ్మబడుతున్నవి ఈకాలంలో అంతటనూ మా ప్రాడక్టులలో మేము గొప్పరకం పనితనమునకే పట్టువట్టినాము నమ్మకము అందమైన ఆకారము ఎల్లప్పుడు సమ్మేళనమై వుంటవి మీ వెస్టెండుకు మీరు ఎంత కరీదు చెల్లించినా మీ ధనానికి సరియైన విలువ లభిస్తున్నదని మీరు నమ్మియుండవచ్చును కోరినవారికి కేటలాగు ఉచితము

వెస్టెండ్ వాచ్ కంపెనీ
బొంబాయి & కలకత్తా

సెకండస్ న్యూ కాలిబర్ కర్వు
కాంపౌండ్ పేటెంట్ ఎనర్ జైట్ ఉక్కు రు. 125/-
రోల్డుగోల్డు 20 కైరాట్ క్వాలిటి రు 144/-
9 క్యారట్ సాలిడ్ గోల్డు రు 240/-
18 క్యారట్ సాలిడ్ గోల్డు రు 850/-

WEST END WATCH Co.
BOMBAY
CALCUTTA

PUBLIC NOTICE

Know all men through this notice that from 11 12 1950 Shrirangam Ramarao of Anakapalle does not remain an Agent or Selling Agent on behalf of undersigned Businessman of Raipur & Drug (Madhya Pradesh State) His services as Agent or Selling Agent on behalf of undersigned have been terminated from said date If any person deals with him in his capacity as our Agent or Selling Agent undersigned would not be bound by the same

Head Office
BHAI TEJA SHIVJI,
RAIPUR, M P

SOLANKI RICE & FLOUR MILLS
DURG, M P

నిజామాబాదులో
అమర్చిన సౌకర్యాలు గల బస భోజన కాబూ హోటలు నిర్వహిస్తున్న
ఆర్యనివాస్
D c Arts

సారూప్యౌషధ శాస్త్రము
మూల సంగ్రహము వస్తుగుణదీపికతో సహా
డాక్టర్ లంక రామారావుగారు రచించినది
వెల రు 8/- అ
ఆశ్రమం - లంక లక్ష్మీనరశింహారావు,
మెయిన్‌రోడ్డు కాకినాడ

మద్రాసులో మకాం చేసినప్పుడు
శ్రీ శాయ్ లాడ్జి
(ఆధునికమైన అన్నివసతులు కలవు)
1 అబ్ కార్నర్ మైలాపూరునందు బసచేయండి
ఫోన్ 86434

ఏజంట్లు కావలెను

ఇండియా కార్పొరేషన్ లక్కీ
ప్రయిజు టిక్కెట్లు అమ్ముటకు 25% కమీషనుపై ఏజంట్లు కావలెను టిక్కెట్టు వెల 100 150 ఖరీదులు
వివరములకు
India Corporation,
(Rzgd)
UPPADA, East Godavari Dt

చూడండి! † చదవండి!!
మీ ప్రమేయం లేకుండగవంటిది మరణము తప్పదు పాపమే కారణము దేవుడు లోకమును ప్రేమించి కాగా తన ఏక కుమారుడుయందు విశ్వాసముంచు ప్రతివారును నశింపక నిత్యజీవము పొందునట్లు క్రీస్తును అనుగ్రహించెను కావున క్రీస్తుని నమ్మి జీవము పొందండి జాన్ 3: 16
నేనే మార్గమును సత్యమును జీవమునై యున్నాను నాద్వారానే తప్ప ఎవరును తండ్రియొద్దకు రారు జాన్ 14 6

నోటీసు

పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922
(1923 సంవత్సరపు చట్టము)

ప్రధానమూలమున తెలియపరచునదేమనగా, అవసరపు కదుళ్లు అమర్చుట కన్న వ్యాపార మూలధనముగా పుచ్చుకొనుచున్న, ఆదాయంలోని రాయలసీమ మిల్లు లిమిటెడ్ తరఫున జాని మేనేజింగు ఏజంటు, కాయ లు సీ ము డెవలప్‌మెంటు కంపెనీ, సీనియర్ పార్టనరు శ్రీ ఎం పోతుప్పగారు రు 5 00 000 అ ఋణమును కోరుచు, పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922 (1923 సంవత్సరపు చట్టం) క్రింద, మద్రాసు ప్రభుత్వమువారి దరఖాస్తు పెటుకొనియున్నారు.

పనిరు సహాయము మంజూరు చేయుటకు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల, తామాజరై ఆక్షేపించవలసివుంటే ఒక నోటీసును మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టరుకు పంపవలెను సదరు నోటీసులో తన పేరు, అడ్రెసు, వృత్తి, తన ఆక్షేపలకుగల కారణముల చిన్న పేటుమెంటు తెలుపవలెను. అట్టి నోటీసును, మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టరుకు ఈ నోటీసు ప్రచురణ తేదీమొదలు ముప్పది రోజులలోగా చేరవలెను ఏవైనా ఆక్షేపణ లున్నయెడల దరిమిలా తెలియజేయబడు తేదీన ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టరుగారిచే మద్రాసు, కాన్డ్రల్ పోస్టు మాస్టర్ గార్డెన్సులోని వారి ఆఫీసు వద్ద విచారింపబడును

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్




పై చెప్పబడిన వ్యాధి యేమి ఎంపర్సంయిలు మంచియున్నవా యెంత పోడా వుప్పు వేసిందియున్నవా ఏ వయస్సులోయున్నవా గ్యారంటీగా బాగుచేయబడును

పి సుబ్రహ్మణ్యం,
పరిణామశూలలకు స్పెషలిస్టు
177 గోవిందప్పనాయకన్ వీధి మద్రాసు 1




# ఆర్థిక సారస్వతిక వ్యాపార విషయాలు

## దేశీయ పరిశ్రమలకు ముడి పదార్థాల సప్లయి సమస్య

### జాతీయ సంపదల "బోర్డు" ఏర్పడాలని పరిశ్రమల అభివృద్ధి సంఘ సిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 23 భారత దేశ పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలను సేకరించి సప్లయి చేసే బాధ్యతతో జాతీయ సంపదల బోర్డును నెలకొల్పమని పరిశ్రమల అభివృద్ధి కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ కమిటీ నిన్న ఈ వేళ సమావేశం జరిపి పరిశ్రమలు పూర్తిగా పనిచేయటానికి కావలసిన పరికరాలు ముడి పదార్థాలు నిరాటంకంగా సప్లయి కావాలంటే తీసుకోవలసిన అవసర చర్యలను గురించి ఈ కమిటీ చర్చించింది ముఖ్య పరిశ్రమల్లో గరిష్ఠ ఉత్పత్తిని సాధించి దానిని నిలబడేటట్లు శీఘ్ర తీసుకునే ప్రత్యేక సంఘాల వ్యవస్థ, నియమాలను గురించి కూడా చర్చించింది.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితినిబట్టి అనేక దేశాలు ముఖ్యంపర పదార్థాల సన్నిటినీ నిలవ పేర్చుకుంటున్నవి దీనివల్ల ఉక్కు, నండి లాగి, తుత్తునాగం తగరం, మడిశిల అల్యూమినం, నికెల్ స్క్రూ ప్రింట్ కాగితం, కాస్టిక్ సోడా, సోడా యాష్ మొదలైనవి చాల అరుదైపోయినవి ఈ ముడి పదార్థాల సప్లయి సమస్యను పరిష్కరించటంకోసం జాతీయ సంపదల బోర్డు నొకదానిని ఏర్పాటుచేసి సమర్థుడూ, అనుభవశాలి అయిన ఒక వ్యక్తిని కార్యనిర్వాహకుడుగా నియమించాలని ఈ కమిటీ సూచించింది.

### ఉత్పత్తి నరఘాలు

ముఖ్య పరిశ్రమలలో గరిష్ఠ ఉత్పత్తిని సాధించి దానిని నిలబెట్టు చేయటానికి అవసరచర్యలు తీసుకొనే నిమిత్తం ప్రత్యేక ఉత్పత్తి సంఘాల (ప్రొడక్షన్) ను ఏర్పాటు చేసే విషయమై కూడా పరిశ్రమల అభివృద్ధి కమిటీ చర్చించింది ఇంజనీరింగు సరంజామాలు ఔషధాలు వివిధ లోహ సంబంధమైన పరిశ్రమలకు ప్రస్తుతం ఈ పనికి ఏర్పాటు కావలసినదీ అందులో ఎవరు సభ్యులుగా ఉండవలసినదీ నిర్ణయించవలసినదీ, త్వరలో ఈ నిర్మాణం జరుగుతుందనీ తెలుస్తున్నది

ఈ ఉత్పత్తి సంఘాల వ్యవస్థ, నియమాలను కేంద్రపరిశ్రమల-సప్లయిశాఖ ధృవపరుస్తుంది. అని ఈ విధంగా ఉన్నవి—(1) పరిశ్రమలకు కావలసిన యంత్రాలు విడిభాగాలు ముడిపదార్థాలను అంచనా వేయటం (2) ముడిపదార్థాల వాడకం పొదుపుగా జరిగేట్లు పద్ధతులను పాటించటం (3) ప్రస్తుతం ఉపయోగించే పదార్థాలకు బదులుగా ఉపయోగపడే వాటిని అభివృద్ధి చేయటం (4) ముడిపదార్థాల సంబంధిత కార్మికులకు ఆటవచ్చేట్లుచేయటానికి తగిన చర్యలను తీసుకోటం (5) ఉత్పత్తి శక్తిని పెంపొందించటం విదేశీపర్యటనల్లద్వారా ఉత్పత్తి శక్తి పూర్తిగా వినియోగపడేట్లు చూడటం

### కార్మిక-యజమాని సంబంధాలు

పరిశ్రమల్లో అనవసర వ్యయాన్ని తగ్గించి, ఉత్పత్తిని అభివృద్ధిచేసే విషయమై కార్మికుల యజమానుల అభిప్రాయాలను సమన్వయించటంకోసం కార్మిక, యజమానుల ప్రతినిధులతో కూడా సంయుక్త సమావేశాన్ని త్వరలో జరపాలనికూడా పరిశ్రమల అభివృద్ధికమిటీ నిశ్చయించింది ఈసమావేశంలో కార్మికులకూ, యజమానులకూ దుర్వ్యయ నివారణలో సహకారం కుదరవచ్చునని దీనివల్ల దేశాని కంతటికీ లాభించే ముఖ్యమార్గాన్నే కనుగొనాని ప్రభుత్వం అనుసరించటం సులభము అవుతుందనీ భావించబడుతున్నది

అభివృద్ధి కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షుడూ ఎగుమతుల మంత్రీ అయిన హరేకృష్ణ మహతాబ్ అధ్యక్షతన జరిగింది ఆర్థికమంత్రి చిదంబరం, ఉపవాణిజ్య మంత్రి కె టి షా, పారిశ్రామిక సభ్యులు జి ఎల్ మెహతా, టి టి కృష్ణమాచారి ఒక రైల్వే బోర్డు ప్రతినిధి పరిశ్రమలు, ఆర్థిక వాణిజ్య శాఖల మంత్రుల కార్యదర్శులు పాల్గొన్నారు

### ఆర్థిక శాస్త్రజ్ఞుల వైఖరి

అలీఘర్, డిసెంబరు 23 ఉత్పత్తిని పెంచటానికి పారిశ్రామికులను ఏ విధంగా ప్రోత్సహించాలి అన్న అంశంమీద అఖిల భారత ఆర్థిక శాస్త్రజ్ఞుల వార్షిక మహాసభ నిన్నటినుంచీ చర్చిస్తున్నది. అయితే ఇంతవరకూ సమావేశంలో చదివబడ్డ 15 వ్యాసాల్లోనూ మూడు మాత్రమే ప్రోత్సాహ చర్యలను సూచించినవి మిగిలినవన్నీ కేవలం సిద్ధాంతరాద్ధాంతాలతో నే తృప్తి పడ్డవి

డా॥ ఆర్ కాలకృష్ణన్ (మద్రాసు విశ్వవిద్యాలయం) వ్యవసాయ లాభాల పన్ను పెటుబడి పెరుగుదల పన్ను మొదలైనవి చేసిన పన్నుల భారాన్ని తగ్గించాలనీ అన్నాడు డా॥ ఆర్ ఎన్ పాండువాల్ (మద్రాసు) రాబడి పన్ను అందనా పేసిటప్పుడు అరుగుదిగుగు భర్తీ నిధికింద ఎక్కువ మొత్తాన్ని వదలాలన్నాడు, విశాలమంచి పెటుబడులు లభించటంలేదు కనుక పెట్టుబడులకు ప్రోత్సాహం చేయాలనీ అంటే ప్రజల పేవింగ్స్ అన్నిటినీ ప్రభుత్వమే వ్యాధీన పరచుకుని పెటుబడి పెటాలనీ టి సి మల్కానీ (బరోడా) సూచించాడు గ్రామీణ ప్రాంతాల్లో పేవింగ్స్‌ని ప్రోత్సహించటానికి ప్రత్యేక చర్యలు అవసరమని భోపాల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మాల్ హోత్రా అన్నాడు

కార్మికుల శ్రేయస్సు మెరుగా సంఘపు శ్రేయస్సులోనే ఇమిడి ఉన్నట్లు వారికి తోచేట్లు చేయాలనీ సోషలిస్టు వ్యవస్థ బలపడే ఉత్పత్తి పెరగుతున్నదనీ ఇతరులు అన్నారు

### త్వరలో ఆంగ్లో-పాక్ వాణిజ్య ఒప్పందం

లండన్ డిసెంబర్ 23 పాకిస్థాన్, బ్రిటన్‌లు త్వరలో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోగలవన్న ఆశను బ్రిటిష్ విదేశ వ్యాపారమంత్రి ఆర్థర్ బాటంలే నేడు వెలడించాడు పాకిస్థాన్‌తో సంప్రదింపులుజరిపి ఈ వేళ పార్టునే తుయన తిరిగివచ్చాడు ఆ సంప్రదింపుల్లో బ్రిటిష్ ట్రేడ్ బోర్డు ఉద్యోగులుకూడా పాల్గొన్నారు 1949 నాటి ఇండియా-బ్రిటన్ ఒప్పందం స్థానంలో కొత్తది జరగాలని పాకిస్థాన్ కోరుతున్నది

ఇప్పుడు బ్రిటన్ ఏడాదికి 2 కోట్ల పౌన్లు విలువగల తేయాకు, జనుము, ఎగుమతులు తీసుకుని పాకిస్థాన్‌నుంచి తెప్పించుకుంటున్నది

### బ్రిటన్ డాలర్లకొరత యూరపుతో వ్యాపారం

లండన్, డిసెంబర్ 23 యుద్ధానంతరం బ్రిటన్ ఆర్థికంగా కొంతవరకు కోలుకుని మార్షల్ సహాయాన్ని కాస్కాలికంగా అక్కరలేదన్నది కాని, డాలర్ల అవసరం మాత్రం ఎక్కువగానే ఉన్నది యూరపియన్ దేశాల లావాదేవీల సంఘంద్వారా ఇప్పుడు బ్రిటనుకు బంగారం రూపంలో సొమ్ము చెల్లించబడుతున్నది ఈ సంఘంలో చేరిన 17 దేశాల్లో స్టర్లింగ్ ప్రాంతానికి 1490 లక్షలపౌన్ల మిగులువచ్చింది 45 లక్షలపౌన్లు బంగారు రూపంలో లభించింది యూరప్ దేశాలకు మంచి దిగుమతి నిర్బంధాలను బ్రిటన్ చాల వరకు సడలించింది

ఈఏడు బ్రిటన్ ప్రజలు క్రిస్మస్ పండుగకి ఈ మధ్య ఎన్నడూ పెట్టనంత డబ్బు ఖర్చు పెడుతున్నారని బ్యాంకులు లెక్కలవల్ల తెలిసినది

### జెక్ పరిశ్రమలకు కొత్త కాలమానం

ప్రాగ్ డిసెంబరు 23 జెక్ ప్రభుత్వ కార్యాలయాలూ పరిశ్రమల్లోనూ ఇకనుంచి 364 రోజు సం॥ (మామూలు సం॥నికి 365 రోజులు) కొత్త మానంతో అనుసరించబడుతుంది

ఈ పద్ధతిని పటి ఏడాది శాలుశు పాదాలుగా విభజించబడుతుంది. పాదానికి 19 రోజులు ప్రతి పాదంలోనూ శాలుశు వారాలుంటే సెలలు రెండూ ఆయదు వారాల సెల ఒకటే ఉంటుంది వారానికిమాత్రం 7 రోజులే

ఈ పద్ధతి వల్ల లెక్కలు జీతాలు అందటాలు మొదలైన వాటికి చాలా అనుకూలంగా ఉంటుందని చెప్పబడినది అయితే ఇతర వ్యవహారాలు మాత్రం పాత పద్ధతిలో నే నడుస్తవి

## ఫ్రాన్సులో పరిశ్రమలకు అణుశక్తి సహాయం

పారిస్ డిసెంబరు 23 ఫ్రాన్సు ఇంతవరకు అణుశక్తి పరిశోధనలను పరిశ్రమల నిమిత్తం, శాంతి ప్రయోజనాల నిమిత్తం కొనసాగిస్తున్నది ఇప్పుడు దేశరక్షణకు అవసరమైతే దానిని అందుకుకూడా వినియోగించే పారకాశం అని మాన్సీ ఫ్రాన్సిస్ పెరిన్ వెల్లడి చేసారు ఈయన ఫ్రెంచి అణుశక్తి పరిశోధన విషయమైన సర్వ వ్యవహారాలకు అధికారి

ఫ్రాన్సుకు అటంబాంబును తయారు చేయగల సామర్థ్యం అంతిగా లేదని ఆయన అన్నారు అయినా, అటంబాంబువల్ల కలిగే ఫలితాలను గూర్చి వాటిని గూర్చి ఫ్రెంచి శాస్త్రవేత్తలు సైన్యాధికారులకు తెలియచెప్పవలసి యుంటుందని ఆయన చెప్పారు

ఫ్రెంచి అణుశక్తికమిషన్ కార్యక్రమాన్ని వివరిస్తూ అణుశక్తిని నిర్మాణాత్మకమైన కార్యకలాపాలకు ఎటా వినియోగించవచ్చో తెలుసుకోవడమేనని ఆ తెలుసుకొని, దేశాన్ని ఆ విధంగా అభివృద్ధిలోకి తీసుకురావడానికి ప్రయత్నం చేయడమని ఆయన వివరించారు

### ఆఫ్ఘన్ వ్యాపార రాయబారవర్గం

న్యూఢిల్లీ డిసెంబరు 23 ఆఫ్ఘన్ వర్తకుల రాయబారవర్గం ఒకటి నేడు భారతి వాణిజ్య శాఖ ఉద్యోగులను కలుసుకొని ఒటల కొనుగోలు విషయంలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను గూర్చి వివరి చుకున్నారు

ఈ వర్తకులు ఇండియాకు అఫ్ఘనిస్థాన్ నుంచి పళ్ళను తీసుకు వచ్చి, వాటిని అమ్ముకొని తిరిగిపోయేటప్పుడు ఇండియాలో వస్త్రాన్ని కొనుక్కు పోతూ వుంటారు

కాని ఇండియాలో వస్త్రంపంపిణీగూడా కంట్రోలు చేసిన కారణంగా వీరు ఇప్పుడు ఇబ్బందులపాలు అవుతున్నారు అగ్గిపుల్లలకు ఈ విషయంలో కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కల్గించాలని వీరు వాణిజ్యశాఖ వారిని కోరారు

## దక్షిణాఫ్రికాలోని భారతీయ పరిస్థితి

### బ్రిటిషు శాంతి ప్రచారకురాలు అభిప్రాయం

హైదరాబాద్ డిసెంబరు 23: బ్రిటిషు శాంతి ప్రచారకురాలు మిస్ మురియల్ లెస్టర్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, దక్షిణాఫ్రికాలోని భారతీయుల ప్రస్తుత పరిస్థితి చాల విచారకరంగా నే ఉన్నదని చెప్పెను దక్షిణాఫ్రికాలోని భారతీయులు నిర్మిత ప్రాంతాల బయట సంపాదించుకొన్న భూములను వారినుండి లాగివేసుకోవటం జరుగుతున్నదని ఆమె చెప్పెను మతి సంబంధమైన ఆస్థుల విషయంలో కూడ మిశ్రోయింపు యిర్వటం లేదు జోహాన్సెస్ బర్గ్‌నకు, ప్రిటోరియాకు మధ్య ఒక ముస్లింకు చెందిన అనాథ శరణాలయము అమ్మివేయబడింది అక్కడ మలాక్ ప్రభుత్వం జాతి విచక్షణ విధానం అమలు జరుపబడింది శ్వేత జాతులలో 10 వేల మందికి 32 గురు క్షయ వ్యాధినిలవ బాధ పడుతుండగా, భారతీయులలో ప్రతి 10 వేల మందికి 350 మంది యీ వ్యాధినిలవ బాధ పడుతున్నారు ఇతరేతర రోగ యింకా అనేక వ్యాధులవలన కూడ బాధ పడుతున్నారు. అని ఆమె చెప్పెను

దక్షిణాఫ్రికాలోని భారతీయులకు ప్రస్తుతము కావలసినదల్లా ఎటి ప్రతిఫలాపేక్ష లేకుండా అందరినీ సంఘటిత పరచి ఏకీకృతంగా పడిఎండగల విజ్ఞాన్వర్ధ పరుడైన నాయకుడు నిర్మాణాత్మకమైన దృక్పథం కృషి యీనాడు అవసరం

బ్రిటిష్ కమ్యూనిస్టు దేశం కాకపోయినప్పటికీ కమ్యూనిస్టు వ్యతిరేకి అని తాను విశ్వసించడంలేదని ఆమె చెప్పెను రష్యన్లను ఖండించటం మూర్ఖత్వం ఎంగువేత సంపేంపస్యాలో ఆరుగురేడుపరిలో ఒక్కడు మాత్రమే కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు ఇంతేగాక రష్యా ప్రజలలో జాదాలు సగంమంది చర్చీలకు పడుతున్నారని తాను విన్నట్టు ఆమె చెప్పెను యుద్ధం ఉన్మత్తునిచర్య అని ఆమె యుద్ధోన్మాదులను ఖండించెను

## విద్యార్థుల క్రైస్తవప్రచారోద్యమసభ

హైదరాబాద్, డిసెంబరు 23 ఇండియా పాకిస్థాన్, సింహళంలోని విద్యార్థుల క్రైస్తవ ప్రచారోద్యమ ఎభ నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగింది మూడు దేశాలనుండి దాదాపు 500 మంది ప్రతినిధులు వచ్చారు సభను హైదరాబాదు ముఖ్యమంత్రి ఎం కె వెల్లోడీగారు ప్రారంభించి భారతదేశం మతనిరపేక్ష లేని రాజ్యమనే భావమును వెలిబుచ్చారు సభకు హాజరైన వారిలో బ్రిటిషు శాంతిప్రచారకురాలు మిస్ మురియల్ లెస్టర్ కూడ ఉండెను

## బిజనపల్లిలో ఆంధ్రసారస్వత పరిషత్తుశాఖ స్థాపన

హైదరాబాద్, డిసెంబరు 22 మహబూబ్‌నగర్ జిల్లాలోని బిజనపల్లి గ్రామమున పురప్రముఖుల ప్రోత్సాహముతో ఆంధ్రసారస్వత పరిషత్తుశాఖ ఈ క్రింది కార్యవర్గముతో ఏర్పాటు చేయబడింది ఆర్ చెన్నారెడ్డి అధ్యక్షులుగను శ్రీ బి నారాయణగుప్త ఉపాధ్యక్షులుగను ఆర్ గోపాలరెడ్డి కార్యదర్శిగను కె కిష్టమూరారి కోశాధ్యక్షులుగను ఎన్నికైనారు

సభ్యులుగా కె రామచంద్రాచారి, గొల్లం లక్ష్మయ్య పంతుల బుచ్చన్న, బుచ్చారెడ్డి గార్లు ఎన్నికైనారు

## కలకత్తాకి కొత్త రేడియో యంత్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 23 జనవరి 8 వ తేదీన కలకత్తాలో మరొక రేడియో యంత్రం పని చేస్తుంది హైపవర్ మీడియం వేవ్ మీద ఇది పని చేస్తుంది దీని కపాసిటీ 800 మీటర్లు ఫ్రీక్వెన్సీ 1000 కి లోసైకిల్స్ 8 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఇది పని ప్రారంభిస్తుంది

## పైందాబాదు సరిహద్దు గ్రామాల రైతులకు ఇచ్చిన ఆయుధాల వాపస్

### త్వరలోఉత్తర్వుచేయనున్నట్లు కర్నూల్ కలెక్టర్ ప్రకటన

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 24: హైదరాబాదు సరిహద్దు గ్రామాలలోని రైతుకు ఆత్మరక్షణార్థం ఇచ్చిన ఆయుధాలను వాపసు తీసుకొనవలెనని త్వరలో తాము ఉత్తర్వు చేయబోతున్నట్లు ఈ జిల్లా కలెక్టరు పి వి చలపతి మొదలియార్ గారు అన్నారు

ఈ ఆయుధాలు కమ్యూనిస్టుల కైవసం కాకుండా వుండేందుకే ఈ చర్య తీసుకోబోతున్నామన్నారు గత శుక్రవారం కమ్యూనిస్టుల దుండగాలకు దోంగతి వాలకు గురియైన శివపురం ఇత్యాది గ్రామాలకు వెళ్ళి తిరిగి వచ్చిన కలెక్టరుగారు మొన్న కాత్రి తిరిగి వచ్చారు నిన్న ఉదయం పత్రికల వారితో మాట్లాడుతూ ఇంకా ఈ విషయాలు తెలిపారు ఈ గ్రామాలకు వచ్చి కమ్యూనిస్టులు ఈ 14 వ సిద్ధేశ్వరంవచ్చి గ్రామస్థుల ఆయుధాలు ఎత్తుకపోయినవారే అయివుండాలి శివపురం పల్లగుల అడవులలో వుంది వచ్చిన దుండగులు 10 మందే వారి నాయకుడు ఆజాను బాహువుని ఇంగ్లీషు, ఉర్దూ ధారాళంగా మాట్లాడగలవాడని తెలిసింది వాళ్లు మొదటి రాత్రి 8 గంటకు ఆ గ్రామం వచ్చారు గ్రామ మునసబుల్లు అడపికారి ఎస్ ఎ వదూద్ కొత్తపల్లి పల్లినట్లు తెలుసుకొని అక్కడికి వెళారు అతడు అక్కడి ఒక సద్రంగి ఇంటి ఎగుట ఒక పాకలో నిద్రిస్తూండగా లేపి, 'నీ తుపాకీ తూటాలూ ఇయ్యి' అన్నారు అని అతడు కర్నూల్ ఆఫీసులో వున్నవని అతడు చెప్పగా, నమ్మక చేతులూ కాళ్లూ కట్టివేసి కత్తిపంపారు పాపం, అతడు పెళ్లాం పిల్లలుగల యువకుడు పని పాటలలో నమర్థుడు

తర్వాత కొత్తపల్లి అడవికాపరి తుపాకీ కూటాలూ లాక్కొని గువ్వలకుంట, ఇంద్రేశ్వరం వెళ్లారు. (అక్కడ ఏమిచేసి దీ ఈ పత్రికా పాఠకులకు తెలిసిందే) ఇప్పుడు అక్కడ మూడు ప్లాటూన్ల పోయిస్ పోలీసులు ఉంచాయి ఇంకా రెండు ప్లాటూన్లు పళనినుంచి త్వరలో వస్తవి

### అడవికాపరి రికార్డుల దహనం

కర్నూలు గుండ్లకుంట జాగిలూటిలో అడవికాపరి కాలూరు రికార్డులను తగులబెట్టారని కలెక్టరుగారు చెప్పారు.

### అడవులలో గాలింపు

కేంద్రప్రాంత బలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ భిజాపుల్సన్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు టి కె వెంకట్రామన్ ఆత్మకూరులో మకాము పెట్టి దుండగులకోసం అడవులు గాలిస్తున్నారు

### వెన్నాయపాలెంలో దోపిడీలు

పి టి ఐ కర్నూలు విలేఖరి ఇట్లా బ్రాకాడు మార్కాపురానికి 30 మైళ్ళలో గల వెన్నాయపాలెంలో గత గురువారం సుమారు 12 మంది ఒక దుకాణాన్నీ, ఒక ఇంటినీ దోపిడీ చేశారని తెలిసింది వీరు కమ్యూనిస్టులై వుంటారంటున్నారు ఆ దుకాణంలోనూ, ఇంటిలోనూగల వస్తువులతోపాటు వాళ్లు ఒక తుపాకీ, బరమూ, పగలూ ఎత్తుకుపోయారట ఆ ఇంట్లోని కొన్ని ముఖ్యమైన రికార్డులు తగులబెట్టారట.

### పార్వతీపురంలో మశూచివ్యాధి

పార్వతీపురం డిసెంబరు 20 గతిమూసం రోజులుగా ఇక్కడ మశూచి వ్యాపించింది ఇప్పటికి 50 మంది దాకా మరణించినట్లు తెలుస్తోంది అధికారులు టీకాలు వేస్తున్నా వ్యాధి వ్యాప్తి తగ్గలేదు

## విదేశాలనుండి బియ్యం దిగుమతికి ప్రయివేట్ వర్తకులకు అవకాశం

### ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మద్రాసు పరిశ్రమల మంత్రి పెరుమాళ్లస్వామిరెడ్డిగారి ప్రకటన

తూత్తుకుడి డిసెంబరు 23 విదేశాలనుంచి బియ్యం దిగుమతి చేసుకోవడానికి ప్రైవేటు వర్తకులకు అవకాశమిచ్చే విషయం ప్రభుత్వం వారు చాలా శ్రద్ధగా యోచిస్తున్నారని మద్రాసు పారిశ్రామిక మంత్రి సి పెరుమాళ్ స్వామి రెడ్డిగారు యివాళ యిక్కడ ఉద్ఘాటించారు రాష్ట్రంలోని బియ్యపు పరిస్థితిని ప్రభుత్వం వారు బాగా ఎరుగుదురనీ, ఈ లోటు పూడ్చ గొట్టడానికి అవసరమైందల్లా సాధ్యమయిందల్లా వారు చేసే తీరతారనికూడా ఆయన గారు చెప్పారు

సంచి ప్రశ్నను తీసుకువచ్చి, వాటిని అమ్ముకొని తిరిగిపోయేటప్పుడు ఇండియాలో వస్త్రాన్ని కొనుక్కుపోతూ వుంటారు

కాని ఇండియాలో వస్త్రంపంపిణీగూడా కంట్రోలుచేసిన కారణంగా వీరు ఇప్పుడు ఇబ్బందులపాలు అవుతున్నారు అగ్గిపుల్లలకు ఈ విషయంలో కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కల్గించాలని వీరు వాణిజ్యశాఖ వారిని కోరారు

తూత్తుకుడిలోని భారతి వాణిజ్య మండలి రజతోత్సవ సమావేశాలకు ఆయన అధ్యక్షతన వహించారు కంట్రోళ్లనూ, రాష్ట్ర ఆహార పరిస్థితినీ గురించి ఆయన ఇంకా ఇట్లన్నారు "దేశంలోని పరిస్థితినిబట్టి ఏదో కొంతకు కొంత కంట్రోలు అవసరమయి వచ్చింది తప్పని సరిగా అది ఎంత మట్టుకు అవసరమో అంతకుమించి ఒక్కదినం కూడా దాన్ని నిలిపి ఉంచబోయేదిలేదు ఈ కంట్రోళ్లు ఉన్నంతకాలం మట్టుకు వాటిని ప్రయోజనకరంగా నిర్వహించవలెనో వర్తకజాతిఅంతా ప్రభుత్వంతో పూర్తిగా సహకరించ వలెనని కోరుతున్నాను"

ఎగుమతుల మేలిసుణాన్ని నిలుపుకోవలసినా పెంచుకోవలసినా అవసరాన్ని నొక్కి చెప్పుతూ "ఇటీవల ఎగుమతులో వయనాణ్యాలు చాలా కొరవడి పోతున్నట్లు విదేశాల నుంచి ఫిర్యాదులు విపరీతంగా వస్తున్నాయి ఈ విషయమై ఎగుమతి దారులు ప్రత్యేకశ్రద్ధ కనబరచాలి ఈ విషయంలో వారు మాంచి దూరదృష్టి కనబరచాలి గాని తక్కువ లాభాలమీద మాత్రమే దృష్టిని కేంద్రీకరించరాదు" అని ఆయన చెప్పారు

## ఇండోచైనా రాజ్యాలకు స్వాతంత్ర్య ప్రదానం

### ఒడంబడికపై సంతకాలు

పారిస్, డిసెంబరు 23 ఫ్రాన్సు సార్వభౌమాధికారంక్రింద ఇండోచైనా రాజ్యాలైన వియత్‌నామ్, లావోస్, కాంబోడియాలకు స్వాతంత్ర్యం దత్తంచేసే ఒడంబడికపై ఆ మూడు జాతులు, ఫ్రాన్సుల ప్రతినిధులు ఈ రోజున పరస్పర కౌలు చేశారనీ ఫ్రెంచి వార్తాసంస్థ పెయిగాన్ నుండి దత్తం చేసింది.

ది
యునైటెడ్
కమర్షియల్
బాంక్
లిమిటెడ్.
బాంకింగ్ వసతు లన్నియు ఇవ్వబడును.
కలకత్తా
ఎం. డి. బిర్లా, చైర్మన్
వి. టి. ఠాకూర్, జనరల్ మేనేజరు

PHONE SOUTH 864
GRAM. SELLERS
KIRON
THE LETTER LAMP
AGENTS:- THE ORIENTAL MERCANTILE CO LTD.
36A&B PRATAPADITYA ROAD CALCUTTA - 26
మద్రాసు శ్రీ ఎల్ జి ఎలెక్ట్రికల్ కార్పొ
54, ఎల్రా స్ట్రీట్ కలకత్తా
మద్రాసు శాస్త్రానికి కిరణ్ లాంప్సు డిస్ట్రిబ్యూటర్లు

SPLENDID SELECTION
MADE IN FAMOUS SWISS FACTORIES
EACH GTD FIVE YEARS
NO 6N
5 JEWELS CHROME 30/- ROLLED GOLD 33/-
7 JEWELS CHROME 35/- SUPERIOR 38/-
15 JEWELS " 49/ ROLLED GOLD 48/-
NO 3N
5 JEWELS CHROME 28/- ROLLED GOLD 33/-
7 JEWELS CHROME 33/- SUPERIOR 36/-
15 JEWELS " 48/ ROLLED GOLD 58/-
NO 6S
FULLY JEWELLED 10/- SUPERIOR 21/-
WITH RADIUM 21/- CENTRE SECOND 28/-
SPECIAL HIGH CLASS MACHINE 27/-
NO 3S
5 JEWELS CHROME 26/- ROLLED GOLD 32/-
7 JEWELS CHROME 32/- ROLLED GOLD 36/-
15 JEWELS 48/- ROLLED GOLD 58/-
NO 6S
5 JEWELS CHROME 22/ SUPERIOR 28/-
5 " ROLLED GOLD 30/- SUPIRIOR 33/-
15 " CHROME 45/ ROLLED GOLD 55/-
TIME PIECE - 20/ SUPERIOR 25/-
POCKET WATCH 12/- SUPERIOR 15/-
Postage extra Free on order for two
H. DAVID & CO.
POST BOX NO 11424 CALCUTTA

## యుగోస్లావియాపై దాడి జరిగే అపాయం

### మార్షలు టిటో హెచ్చరిక

బెల్‌గ్రేడ్ డిసెంబరు 22 "తూర్పు దేశాలు యుగోస్లావియాపైదాడిచేసే అపాయమున్న" దని మార్షల్ టిటో యుగోస్లావియా ప్రజలను నేడు హెచ్చరించాడు.

ఆయనఇంకాఇలా ప్రకటించారు:—

"ఇతరులప్రయోజనాలకై యుగోస్లావియా ఎన్నడూయుద్ధానికిదిగదు కాని, తమ ఆత్మరక్షణకు స్వాతంత్ర్యం రక్షించుకొనడానికి మాత్రమే యుగోస్లావియా ప్రజలు పోరాడగలరు

"మనపై దుష్టాంతలుకలిగిఉన్న కారణం చేత కమిన్‌ఫారమ్ దేశాలు ఆయుధధారణ చేస్తున్నవి"

## హిమాలయ ప్రదేశ్ ప్రతినిధుల సభ

లక్నో డిసెంబరు 22 సోషలిస్టు పార్టీవారు యేర్పాటు చేసిన హిమాలయ ప్రాంత దేశముల సభ నేడిచ్చట శ్రీ జయప్రకాశ్ నారాయణగారి అధ్యక్షతన ప్రారంభమయ్యెను, ఈ దేశములలో అనగా ఆఫ్‌గనిస్థాన్, టిబెటు, నేపాలు, కాశ్మీరు, సిక్కిం భూటాన్, బర్మా, భారత దేశములలో వీటిలో ఆదాయమునకు ధనికుల ఆదాయమునకు చాలా వ్యత్యాసముండె పని ఎభను ప్రారంభించిన డా॥ లోహియా గారు చెప్పారు ఈ దేశముల పరస్పర సహాయమునకై ఒడంబడికి చేసికొన వలెనని ఈ దేశములలో ప్రజాప్రభుత

## వైష్ణవ మహాసభ

### శ్రీ నారాయణస్వామి ఎల్లెగారి అధ్యక్షతను సమావేశం

### వైష్ణవ మహాసంఘ ఉద్దేశాలను వివరిస్తూ వెంకటస్వామినాయుడుగారి ప్రసంగం

మదరాసు, డిసెంబరు 24 ప్రకృత పరిస్థితులకు అనుగుణమైన జాతి మత పరమైన నీతులను పాటించవలసిందుటయే వైష్ణవ మతసారమని శ్రీ నారాయణస్వామి ఎళే నిన్న సాయంత్రం ఉప్పుటూరు ఆళ్వార్ చెట్టి రామానుజకూటములో శ్రీ వైష్ణవ మహాసభకు అధ్యక్షత వహించి చెప్పిరి

మహాసభకు పబ్లిక్ [illegible] శ్రీయం భక్తవత్సలం అయ్యంగార్, పలువురు ఆచార్యులు హాజరయ్యారు.

ప్రార్థనానంతరము ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామి నాయుడు బి. యే. బి. యల్ యం. యల్ సి ముఖ్యమంత్రి అధ్యక్షుడు, ప్రతినిధులకు స్వాగతమిచ్చుచూ శ్రీ వైష్ణవ మహాసంఘ ఉద్దేశ్యములు గురించి, 25 సంవత్సరములనుండి ఈ సంఘమువారు చేయుచున్న వైష్ణవ మత ప్రచారము గురించి తెలిపిరి

శ్రీ నాయుడుగారి కంటకూ ఇట్లు చెప్పిరి శ్రీ రామానుజులవారు ఘనవిధిహించిన మహాపవిత్రతలలో ఒకరు. వేటికిని మనము చెప్పుకొని గర్వించుచున్న అనేక సంస్కరణలను వారు తమ జీవితకాలములోనే సాధించి చరుండిరి హిందూమతమును సంస్కరించి జీవనైన పునాదులు వేసియుండిరి వైష్ణవ మతమును నలుదిశల ప్రచారము చేయవలసిన శిష్యులను ఆదేశించిరి ఈ సంఘము వైష్ణవ మత సిద్ధాంతములను ప్రచారము చేయుటకు కృషి చేయుచున్నది. ఇది ప్రపంచమునకు క్షేమమని నా భావము స్వామి వివేకానంద, అరవిందఘోష్, రవీంద్రనాథ్ ఠాగూర్ లాటి తత్వవేత్తలు రామానుజ సిద్ధాంతములను తమ రచనలలో, ప్రసంగములలో అనుసరించి రామానుజులవారిని ప్రశంసించి యుండిరి అనాథ కారణములగా మధ్య కాలములో రామానుజుల సిద్ధాంతములు మరుగు పడిపోవుచున్నవి. నేడు శ్రీ రామానుజులనిలో విశాలహృదయం కంచు కాగడా వేసినా కనుపడుటలేదు. మతపార్శ్వల దృష్టిలో మనము పతనమైపోయినామని చెప్పుటకు విచారముగ యున్నది ఒకటి రెండు ఉదాహరణలు ఇచ్చెదను మనలో కుల విభేదములు ప్రబలమైనవి ఆచార్యులు ఒక పరిమితిలో మాట్లాడెదరు వైష్ణవుడు ఇతరులను కామెర్ల కళ్లతో చూడెడు ఇవి తొలగనియెడల మన తరములో పూర్తిగా నష్టమైనవి మరల చూడలేము. వైష్ణవ మతములోని సత్య నిత్యసిద్ధాంతము మన సంఘము ప్రచారము చేయుచున్నది ఈ సంస్థ అభివృద్ధికి విద్వాన్ టి. డి. రామస్వామి నాయుడు వడయార్ ఏకాంగిస్వామి గోవిందరామానుజ ఏకాంగిస్వామి, చిత్రకూటం రామానుజస్వామి, పి. రాఘవరామానుజస్వామి ఎంతయో కృషి చేసిరి అదీగాక విద్వాన్ వి. వెంకటరాజులు రెడ్డియార్ విద్వాన్ వి. ఆర్. పురుషోత్తమనాయుడు, పండిత్ రంగరామానుజం, పండిత్ యస్. కృష్ణపిణిఅయ్యంగార్ విద్వాన్ ఎ. భూధరహంపళ్లి రాస్తుమంతిటా పర్యటన చేసి ప్రచారము చేసిరి

మహాసభలు, గ్రంథప్రచురణ, వార్షిక సంప్రదాయ పరీక్షలు జరిపి విద్యాసంస్థలకు సహాయము చేయుట, దిక్కులేని వైష్ణవులకు సహాయము చేయుట, ప్రచారకులను తయారు చేయుట మొదలగు కార్యములను ఈ సంస్థ నిర్వహించుచున్నది

మాకు ఇతర మతములతో స్పర్థలేదు మతము పేరాంతమునకు సంబంధించినంత వరకు ఆళ్వారులు, ఆచార్యపురుషులు చెప్పినదే వేదమని మా నమ్మకము ఈ 25 సంవత్సరములనుండి వైష్ణవములోద్ధరణకు పాటుపడిన మహా నాయకులకు నా అభినందనలు తెలుపుకుంటున్నాను ముఖ్యమంత్రి కుమారస్వామి రాజా కుటీరము ప్రారంభించిరి ((పారంభోపన్యాసము నిన్నటి ప్రకటించబడెను)

### అధ్యక్షుని ఉపన్యాసం

శ్రీ నారాయణస్వామి ఎళే అధ్యక్షోపన్యాసములో వైష్ణవ మతము చాల ప్రాచీన వైష్ణవనియు దక్షిణభారతములో చరిత్రకు పూర్వముండే వున్నట్లు నిదర్శనము లున్నవనిరి 'శిలప్పాధికారం' లో ఈ ప్రస్తావన వున్నదిగ పమ్మాళ్వార్ విరచితమైన పాలరుపబంధములు నాలుగు వేదములు సారమే ఆళ్వారులు క్రీ॥ శ॥ రేక శివ శతాబ్దుల వారయినా వారి దివ్య ప్రబంధములు సర్వకాల సర్వావస్థలకు చెందినవిగా యున్నది వేదములు బహు కొద్ది మందికి మాత్రము తెలుసుకొనే అవకాశము వున్నది ప్రబంధములు అందరికీ అందుబాటులో వుండును ఆళ్వార్ల తరువాతి ఆచార్యులు వచ్చిరి అందులో ప్రథమ ఆచార్యులు రామానుజులు ఆళ్వార్ల ప్రబంధములను జన సామాన్యమునకు అందుబాటు చేసిరి జాతి మత వివక్షతను పాటించక పోవుట వైష్ణవ మత సారము ప్రత్యేకతనము కూడ అదేనని శ్రీ నారాయణస్వామి పెళ్ళి చెప్పిరి

శ్రీ వేణుగోపాల నాయగర్ మహాసభ సందర్భమున శ్రీ సి. రాజగోపాలాచారి, ఎర్. యస్. రాధాకృష్ణన్, డా॥ సి. ఆర్. రెడ్డిగారు తదితరులు పంపిన సందేశములను చదివిరి

ఉదయము ప్రతినిధులు ఊరేగింపుతో పార్థసారథి స్వామి దర్శనము చేసుకొనిరి నాటి కార్యక్రమము ధ్వజతో సమాప్తమయ్యెను

## అంధ్రమహాసభసమావేశం

గుంటూరు డిసెంబరు 23 ఆంధ్రమహాసభ సమావేశం జనవరి 13 వ జరగునని ఆహ్వాన సంఘాధ్యక్షుడు బి. పుణ్యయ్య శాస్త్రిగారు ప్రకటించారు.

# 'ఏ ప్రమాదం ఏర్పడినా ఎదుర్కొడానికి హిందువులందరూ సంఘటితం కావాలి'

## అఖిలభారతహిందూ మహాసభ వార్షికసమావేశంలో ఖరే ఉద్బోధ

### భారతప్రభుత్వ విధానాలపై విమర్శ

పూనా, డిసెంబరు 24 ఇక్కడ నేటి సాయంకాలము ప్రారంభమైన అఖిలభారత హిందూమహాసభ 29-వ వార్షిక సమావేశానికి అధ్యక్షతవహించిన డా॥ ఖరేగారు, హిందువులందరూ ఐక్యం కావాలనీ, పాకిస్థాన్ భారతదేశంవట్ల ఏవిధానాన్ని అవలంబిస్తున్నదో, అదే విధానాన్ని భారతదేశం కూడా పాకిస్థాన్‌పట్ల అవలంబించాలనీ అన్నారు కాందిశీకుల సమస్యాపరిష్కారమునకు దేశవిభజన రద్దయిన కావలెననీ, లేదా జనాభాబదలాయింపు జరగవలెననీ కోరారు ప్రస్తుతప్రభుత్వ విధానాన్ని ఎండగట్టారు

డా॥ యస్. ఆర్. ఖరేగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు

దేశమధ్యంలోగల ఉపద్రవములను గాని బయటి దేశాలలో కలిగెడి ఉపద్రవములను గాని ఎదుర్కొనవలసినంటే హిందువులందరు ఏకముఖముగా సంఘీభవించవలెను ప్రత్యేకంగా ఏ మతాభిమానంగాని, ఏ రాజకీయ తత్వమువారి మనసును రక్షించుటకు ప్రజలలో ఉండే గుణములు గాని పూర్వత్వం గాని ఆ ప్రజలయొక్క వృద్ధికు మనులకు కారణమవును, ప్రజల గుణములను వృద్ధిచేయుటకై హిందూమతములోని ఉన్నత తత్వములు ఉత్కృష్ట సిద్ధాంతములు ఉపకరించగలవు

మహమ్మదీయులను లాలనచేసి సమాధాన పరచుటకు కాంగ్రెసు చిరకాలమునుండియు అలవాటు పడియున్నది అందుమూలముగానే భారతదేశము నేడు రెండు రాజ్యాలుగా చిలిపోయినది విభజనపాలన కాలములో వారి నిర్బంధంవల్ల మనము వారియెడల భక్తి తత్పర్యములకు మాఱతిమి కాని నేడు మనము మనంతట మనమే బిచ్చికముగా వారి యెడల వినయ విధేయతలను మాపు కున్నాము. కాబట్టి మన దేశము సర్వస్వతంత్ర ప్రజారాజ్యమునకు పిలలేదు

దేశము రెండు రాజ్యాలుగా ఖండింపబడుటవల్ల కాందిశీక సమస్య యొకటి దీర్ఘవ్యాధి లెదాపురించినది ప్లానింగు కమిటీవారు యీ కాందిశీక సమస్యకు ప్రాధాన్యము కొనంగి జాతిని నుండుగా పరిష్కరించవలెను

పెహ్రూ-లియాకతాలీ ఒడంబడిక ఎంతవరకు జయప్రదమైనదో దానిని అమలుపరచి చూచుటవల్లనే విచిత్రకావలసి యున్నదని పండిత్ పెహ్రూగారే చెప్పిరి ఈ ఒడంబడిక వ్యర్థమైనదని అందరికీ తెలిసిన విషయము తూర్పు బెంగాలు నుండి కాందిశీకులు ఇంకా రాకుండా ఉండిట్లయితే యీ ఒడంబడిక పార్థకమైనట్లుగా ఎంచవచ్చును

దక్షిణాఫ్రికా ప్రభుత్వము విషయములో భారతప్రభుత్వము పరస్పర ప్రతినిధానము నవలంబించినటుగానే పాకిస్థాను విషయములో కూడా భారతప్రభుత్వము అవలంబించవలెను భారతదేశమువారు పాకిస్థాను ఏ పద్ధతిని అవలంబిస్తే ఆ పద్ధతినే పాకిస్థానుయెడల భారతప్రభుత్వము అవలంబించవలెను

ఢిల్లీలో యిటీవల కాందిశీకుల మహాసభ జరిగెను దేశవిభాగమును రద్దుచేయవలెనని ఒక తీర్మానము ఈ సభలో చేసిరి లేదా ఉభయసామ్రాజ్యములలోను ఉండే హిందువులకు మహమ్మదీయులకు ఒక పథకము నమలరించి పరస్పరముగా మార్పు చేయవలెను ఈ కోరికలను ఈ శేర్చవలసినంటే యుద్ధము సంభవింపగలదు కాని జాతులమైన వ్యాధులకు దారుణమైన మందులను వేయక తప్పదు

మరొక పెద్దమనుష్యుని పనిని 'శిలప్పాధికారం' లో ఈ ప్రస్తావన వున్నదిగ పమ్మాళ్వార్ విరచితమైన పాలరుపబంధములు నాలుగు వేదముల సారమే ఆళ్వారులు క్రీ॥ శ॥ రేక శివ శతాబ్దుల వారయినా వారి దివ్య ప్రబంధములు సర్వకాల సర్వావస్థలకు చెందినవిగా యున్నది వేదములు బహు కొద్ది మందికి మాత్రము తెలుసుకొనే అవకాశము వున్నది ప్రబంధములు అందరికీ అందుబాటులో వుండును ఆళ్వార్ల తరువాతి ఆచార్యులు వచ్చిరి అందులో ప్రథమ ఆచార్యులు రామానుజులు ఆళ్వార్ల ప్రబంధములను జన సామాన్యమునకు అందుబాటు చేసిరి జాతి మత వివక్షతను పాటించక పోవుట వైష్ణవ మత సారము ప్రత్యేకతనము కూడ అదేనని శ్రీ నారాయణస్వామి పెళ్ళి చెప్పిరి

శ్రీ వేణుగోపాల నాయగర్ మహాసభ సందర్భమున శ్రీ సి. రాజగోపాలాచారి, ఎర్. యస్. రాధాకృష్ణన్, డా॥ సి. ఆర్. రెడ్డిగారు తదితరులు పంపిన సందేశములను చదివిరి

ఉదయము ప్రతినిధులు ఊరేగింపుతో పార్థసారథి స్వామి దర్శనము చేసుకొనిరి నాటి కార్యక్రమము ధ్వజతో సమాప్తమయ్యెను

## అంధ్రమహాసభసమావేశం

గుంటూరు డిసెంబరు 23 ఆంధ్రమహాసభ సమావేశం జనవరి 13 వ జరగునని ఆహ్వాన సంఘాధ్యక్షుడు బి. పుణ్యయ్య శాస్త్రిగారు ప్రకటించారు.

ఏదినగా కాశ్మీర్ సమస్య ఈ కాశ్మీర రాజ్యంకోసం భారతదేశము తన రక్తమును ధారపోసినది "యుద్ధములకు దిగము" అనే ఒడంబడికను భారతి ప్రభుత్వమున్నూ పాకిస్థాను ప్రభుత్వమున్నూ పరస్పరముగా వ్రాసికొనుట మంచిదని భారతిప్రభుత్వము పాకిస్థాను ప్రభుత్వానికి సూచించెదరు కాని పాకిస్థాను కోరిన మరుక్షణ కన్నింటికీ భారతి ప్రభుత్వం అంగీకరిస్తే నే తప్ప అట్టి అసమర్థతను వ్రాసికొనుటకు పాకిస్థాను ఆశించరాదు కాశ్మీరు సంస్థానమునకు ఒక రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసేయి ల ప్రస్తుతం పాకిస్థాను ప్రభుత్వాధీనములో నున్న కాశ్మీరుభాగమునందలి ప్రజలు యీ ప్రజాపరిషత్తులో అవగా కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనవలసిన కనుక ఆ ప్రాంతము కాశ్మీరు నుండి విడిపోయి పాకిస్థానుకు చెందినట్లే యగును. కాశ్మీరు సంస్థానములో అయిదింటి రెండువంతుల భాగము పాకిస్థాను వశమైయున్నది ఈ భాగాన్ని పాకిస్థానుకు యిచ్చివేసి, మిగిలిన కాశ్మీరును స్వతంత్రరాజ్యంగా చేయించవలెనే దొంగఎత్తు విజిలీకు రాజకీయ పత్రికలు వేయుచున్నట్లుగా నున్నది

భారతదేశములోని 500 పై చిలర సంస్థానములలోని సంస్థానాధీపులు తమంతట తాము ఇండియా ప్రభుత్వంక్రింద తమ సంస్థానములందుటకు సమ్మతించినంతమాత్రమునే వారి సంస్థానములు ఇండియా ప్రభుత్వ భాగములు గా చేర్పబడెను కాని, ప్రజాపరిషత్తులు జరిపి జనులనోట్లు తీసికొని ఆ విషయమును నిర్ణయించి ఇండియా ప్రభుత్వభాగములుగా కలుపబడు లేదు అట్టి పందర్భములో కాశ్మీరు సంస్థానమునకు మాత్రమే ప్రజలనోట్లు గైకొని జనవాక్య నిర్ధారణ చేయవలసిన అగత్యము లేదు ఇండియాలో చేరియుండుటకు కాశ్మీర్ సంస్థానాధీపుడు ఇదివరకే తన సమ్మతిని ఇండియా ప్రభుత్వమునకు తెలియచేసి యుండెను కనుక జనవాక్య నిర్ణయము అవసరము కనుక భారతిప్రభుత్వం జ్యాంగవిధానమును పెంటనే కాశ్మీరుపరిపంపచేయవలెన అందుకొరకే యిప్పుడు ఇండియా పార్లమెంటులో కాశ్మీరు తరఫున 4 గురు ప్రతినిధులు ప్రత్యులుగా నియోజితులై యున్నారు

టిబెటురాజ్యము స్వతంత్ర పరిపాలనాధికారముగల రాజ్యమనియు, దాని స్వాతంత్ర్యమును భంగపరచరాదనియు కమ్యూనిస్టు చైనాప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వము లేఖవ్రాసినది. అందుకు చైనాప్రభుత్వము ఇలా ప్రత్యుత్తరమిచ్చినది ఈ విషయములో ఇండియాప్రభుత్వము కల్పించుకొనవలసిన అవకాశం లేదనియు ఎల్చిమరాజ్యాల చేతి కీలుబొమ్మవలె భారతిప్రభుత్వము ప్రవర్తిస్తూ ఉన్నదనియు చైనాప్రభుత్వం జవాబిచ్చినది కాబట్టి కమ్యూనిస్టు రాజ్యాలు ఇండియాను లక్ష్యంచేయుటలేదు కొరియాలో 38 అక్షాంశరేఖను దాటి ఉత్తరంగా అమెరికను సేనలను పోనివ్వరాదని ఇండియా ప్రభుత్వము అమెరికాకు సలహాయిస్తే, యీ సలహాను అమెరికా లక్ష్యముచేయలేదు కనుక ఇండియా ప్రభుత్వమును పశ్చిమరాజ్యాల వారు కూడా లక్ష్యముచేయుట లేదు

నేపాలు ఒక్కటే స్వతంత్ర హిందూ రాజ్యము టిబెట్టుపై కమ్యూనిస్టులనెండియాత్ర జరిగినతోడనే నేపాలులో తిరుగుబాటు రావటంలో కొంత అంతరార్థం ఉంది కనుక నేపాలులో స్థిరమైన ప్రభుత్వ మొకటి ఏర్పడవలెను

భారతదేశంలో లందగొండితనం ఎక్కువగావుంది అధికారుల సంబంధు జనాభిమానం ఎక్కువగా వుంది బ్లాకుమార్కెటు వ్యాపారం ప్రజలమైంది ప్రివెంటివు డిటెన్షను అక్రమంగా విచారణ లేని నిర్బంధములు ఎక్కువైనవి

కాంగ్రెసుసంస్థ అనేక అపచారములుచేసి కృంగిపోవుచున్నది మంత్రిపదవుల కోసం ప్రాకులాడుటవల్ల కాంగ్రెసులో చీలికలు ఎక్కువైనవి సర్వాధికారం వహించి కాంగ్రెసు నాయకులు ప్రభుత్వం పాగిస్తూ ఉండడంవల్ల కాంగ్రెసు ప్రతిష్టపోవుచున్నది కాంగ్రెసు ప్రభుత్వంలో ప్రభుత్వానికి ప్రజలకల్ల ఋణం కావలెంటే సమృద్ధిగా లభించుటలేదు కాంగ్రెసు గవర్నమెంటు వారి ప్రాపెట్టులు స్వప్నవలలు కాంగ్రెసు గవర్నమెంటు తమ ఖర్చు తగ్గించుటకు చేసే పాటకంఅంతా బూటకం

ప్రజా స్వాతంత్ర్యమును భంగపరచే శాసనములను రద్దుచేయుటకు ఒక కమిటీని ఏర్పాటు చేయవలెను

హిందూమహాధర్మము కాందిశీకుల పునరావాసములకును ఆర్థికాభివృద్ధి కొరకైన ఎద్దగడువు కొద్ది గడువు స్కీములను ప్రోత్సహించుటకును హిందూ రాష్ట్రము కొరకును కృషి చేయును

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమును శ్రీ పట్కారగారొనంగిరి

కమలు డెమాక్రటిక్కు పార్టీ అనే పేరుతో హిందూమహాధర్మ కొత్త పార్టీ ఏర్పాటు చేయాలి అనే విషయమై ఈ ధర్మసమావేశము చర్చ చేయవలెను అల్ప సంఖ్యాకులను దుందులో చేర్చుకోవాలి హిందువులు కానివారిని కూడా యింగులో చేర్చుకొనుటకు అవకాశమును కల్పించాలి అని ముసాదు బాదులో మహాసభ నిర్మించుకమిటీ సమావేశమైనప్పుడు తీర్మానించబడెను కాని స్థలలో జరిగిన కార్యక్రమములకు మాత్రమే యీ మహాధర్మ యితర వర్గములతో కలిసి పనిచేయవలెను

రాబోవు ఎన్నికలకు మహాధర్మయొక్క ప్రతిజ్ఞాపత్రమును తయారు చేయలెను పౌరస్వాతంత్ర్య రక్షణ, కాందిశీకుల పునరావాసము మొదలైన విషయములలో మహాసభ శ్రద్ధ వహించునని ప్రకటించవలెను *

కాశ్మీరు వ్యవహారంలో ఇండియా గవర్నమెంటు చిక్కుకొని యున్నది కాశ్మీరు విభజన అంగీకరించాలి లేదా దాసోహం అని లొంగిపోవాలి ఆహార సమస్యను కాంగ్రెసు గవర్నమెంటు పరిష్కరించలేకుండా ఉన్నది భారత ప్రభుత్వము దేశమధ్యంలోని దుస్థితివల్ల తన పలుకుబడిని పోగొట్టుకొనుచున్నది

## 38-వ అక్షాంశరేఖ దిగువన కమ్యూనిస్టు సేనలు

1 వ పేజీ తరువాయి

జట్లు రాకెట్ నౌకలు, నౌకాబలాలకు చెందిన యుద్ధవిమానాలు పాగిస్తున్న తీవ్రమైన శతఘ్ని కాల్పులకు విరమించు లండన్‌లోని బ్రిటిష్ అడ్మిరాలిటీ శాఖ ప్రకటనచేసింది

ఆ ప్రాంతంపై కొత్తగా బ్రహ్మాండమైన దాడి జరపడానికి కమ్యూనిస్టు సైన్యాల సమీకరణ జరుగకుండా నిరోధించడమే ఈ శతఘ్ని కాల్పుల లక్ష్యమని ఆ ప్రకటనలో వివరించడమైనది,

ఈ చర్యలలో తొమ్మిదిదేశాల యుద్ధ నౌకలు పాల్గొంటున్నవని ఆ ప్రకటనలో ఉన్నది

### 38 వ అక్షాంశరేఖ పొడవునా పోరాటం

సైన్యాలు కమ్యూనిస్టు సైన్యాలు బ్రహ్మాండమైన దాడి జరపడానికి సంసిద్ధంగా ఉన్నట్లు జనరల్ మెకార్థర్ ప్రకటించిన కారణంచేత సేవూల్‌కు ఉత్తరంగా ఉన్న సమితి బలాలు ప్రతిఘటనకు అత్యుత్తమైనవి

38 వ అక్షాంశరేఖ పొడవునా హ్వాచాన్‌కు దక్షిణంగా తీవ్రమైన పోరాటం సాగుతున్నదని తెలుస్తున్నది

చుంగ్‌చాన్ ప్రాంతంలో 5 000 గజాలదూరం వరకు కమ్యూనిస్టులు ముందుకు చొచ్చుకొనివచ్చారని జనరల్ మెకార్థర్ ప్రకటించాడు

చుంగ్‌చాన్ 38 వ అక్షాంశరేఖకు దక్షిణంగా ఎనిమిదిపెళ్లదూరంలో ఉన్నది కాని అక్కడి కమ్యూనిస్టుయిన్యాల వివరాలు తెలియవు

38 వ అక్షాంశరేఖకు దక్షిణంగా రెండు మైళ్లలోఉన్న చోర్వ్యాప్రాంతంలో కమ్యూనిస్టులు ఉన్నవన్న వార్తలను మెకార్థర్ ధృవపరిచాడు

వరి నాలుగు చైనాసయన్యాలు కొరియాలో ప్రవేశించినట్లు జనరల్ మెకార్థర్ ప్రకటనలో ఉన్నది

ఉత్తరకొరియాలో సహాయ సయిన్యాల సందలనం అధికంగా ఉన్నకారణ చేత కమ్యూనిస్టుబలాలు త్వరలోనే దాడిచేయుడన భయమని జనరల్ మెకార్థర్ ప్రకటనలో ఉన్నది

### రాజకీయఖైదీలకు క్షమార్పణ

టోకియో, డిసెంబరు 23 క్రిస్టమస్ పండుగ సందర్భంలో దక్షిణకొరియా అధ్యక్షుడు డా॥ సింగ్మన్‌రీ నేరస్థులకు ప్రత్యేక క్షమార్పణ ఉత్తరువు జారీచేశాడు ఈ ఉత్తరువు ఇదివరకే శిక్షలు విధించబడిన రాజకీయ ఖైదీలకు వర్తించగలదు

కాందిశీకులుగా మారు వేషాలలో ఉన్న 37 మంది ఉత్తరకొరియా గూఢచారులను పట్టుకున్నట్లు దక్షిణకొరియా పోలీసుశాఖాధిపతి ప్రకటించాడు

### జనరల్ వాకర్ భౌతిక శరీరం

జీప్ ప్రమాదంలో మృతిచెందిన అమెరికా అష్టమ సయిన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ వాల్టన్ వాకర్ భౌతిక శరీరాన్ని జపాన్ పంపే నిమిత్తం సేవూల్ విమానాశ్రయంనందు ఒక విమానంలో ఉంచారు

అష్టమ సయిన్యానికి చెందిన మొదటి కోర్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫ్రాంక్ మిల్బర్న్ విమానాశ్రయం వరకు జనరల్ వాకర్ భౌతికశరీరంతో కూడా వెళ్లాడు

ఒక అమెరికా సయిన్య దళాన్ని ప్రవేశించే అధికారపత్రం చదివి వినిపించే నిమిత్తం జనరల్ వాకరు సేవూల్‌నుండి ఉత్తరంగా వెళ్లే దారిలో అప్రమాదం జరిగింది

అయన 1889 డిసెంబరు 8 వ తేదిని టెక్సాస్‌లోని వెల్డన్‌లో జన్మించాడు.

### జార్జిమార్షల్ ప్రశంస

వాషింగ్టన్, డిసెంబరు 23 లెఫ్టినెంట్ జనరల్ వాకర్ మృతిచెందడానికి పరిగా సంగు అయన సేవ ప్రశంసిస్తూ అమెరికా రక్షణశాఖామంత్రి జనరల్ జార్జి సి. మార్షల్ పంపిన లేఖ అయనకు చేరింది.

## విజయనగరంలో కలరా

### పాకీవారి సమ్మె

### కాలేజీల మూసివేత

(స్వకీయ విలేఖరి)

విజయనగరం డిసెంబరు 23 ఈపూరిలో ఒకవారి కలరావ్యాప్తి పాకీపనివారల సమ్మె, కాలేజీ విద్యార్థులు సమ్మెచేస్తామని బెదిరించుట మొదలగువాటితో వ్యవహారాలు చాలా కష్టగా పరిణమించాయి వారంరోజులలో రంతలాయేసుంచి పస్తున్న ప్రయాణీకులలో సుమారు 50 ఎరుగుశేవలను విజయనగరం రైల్వేస్టేషనులో దించారు ప్రతీ ట్రెయిను పైన రెండూ, మూడు శవములను దించుతూనే వున్నారు స్థానికంగూడా కలరా వ్యాపించి కొందరు చనిపోయి ట్టుగా తెలుస్తున్నది

ఇది ఇలావుండగా 20 నుంచి మునిసిపల్ పాకీపనివారు సమ్మె ప్రారంభించారు సమ్మె విషయమై పురపాలక సంఘ అధికారులతో జరుగుతున్న సంప్రదింపులు ఈ రోజుదాకా ఫలించలేదు నేట పొయంత్రం జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో స్థానిక ప్రముఖుల ఆత్మీయసభ ఎమ్. వేంకటం జరిగింది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎసుమర్తి వీరభద్రస్వామి పురపాలక సంఘ అధ్యక్షుడు బి. వీరాస్వామి, ఉపాధ్యక్షుడు బి. రామసింగ్ కమిషనర్ సి. అప్పారెడ్డి, హెల్తు ఆఫీసరు పట్టాభయ్య మొదలువారు పాల్గొన్నారు పరిస్థితులను చర్చించినిలదవాతి, సమ్మెముగిసేదాకా పౌరులంతా నగర పారిశుధ్యానికి పూనుకోవాలని ప్రకటించడానికి నిర్ణయించి, అందుకు అనుగుణంగా సమాజసేవ మయిన ప్రముఖులంతా రేపు వీధులు, కాలవలూ స్వయంగా శుభ్రపరచుటకు అర్థించారు పౌరులు తాకూడా నగర పారిశుధ్యానికి సహకరించాలని కరపత్రాలద్వారా, టాంటాంద్వారా లౌడ్ స్పీకర్లద్వారా, తెలియచేయడానికి ఏర్పాటులు చేశారు

స్థానిక మహారాజాకళాశాల విద్యార్థులు అంతా పరిస్థితులను పురస్కరించుకొని కళాశాలకు సెలవు ప్రకటించాలనీ లేకపోతే సమ్మెచేస్తామనీ కళాశాల అధికారులను పట్టుచేయగా, ఈ రోజున కళాశాలకు ఒక వారంరోజులు సెలవు ఇస్తూ ప్రకటించారు

### ప్రొద్దుటూరులో మశూచి

ప్రొద్దుటూరు, డిసెంబరు 22 ఈపూరిలో 5 వ వార్డులో 4 గురికి మశూచి పోసినట్లు తెలుస్తోంది, స్థానిక పురపాలకసంఘ ఆరోగ్యశాఖవారు ఈ వ్యాధి నివారణకు, తగిన కట్టుబాట్లు చురుగ్గా చేస్తున్నారు.

## ఇండియాకు అమెరికా ధాన్యం సెనెటర్ సూచన

1-వ పేజీ తరువాయి

ఇండియా క్షామప్రమాదాన్ని ఎదుర్కొంటున్నందువల్ల అమెరికా ఆ దేశానికి ఆహార సహాయం చేయాలని తాను మంగళవారం నాడు కాంగ్రెసుకి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించబోతున్నట్లు అతడు వెల్లడించాడు

(ఇదేవిధంగా కమ్యూనిస్టుచైనాకు కూడా అమెరికా ఆహార సహాయం చేయాలని కొంతకాలం కిందట ప్రచారం జరిగింది కాని ఏమీ జరగలేదు ఆ తరవాతి యుగోస్లావియాకు సహాయం పంపబడుతున్నట్లు ప్రకటించబడ్డది. ఆహార పదార్థాలు లేక కొన్ని దేశాలు బాధ పడుతుండగా, అమెరికా అధికోత్పత్తి పేరుపెట్టి వాటిని నాశనం చేస్తున్నదని ఇటీవల ప్రపంచ పార్లమెంటు మహాసభలో భారత ప్రతినిధి విమర్శించాడు.)

తన వైఖరిని సమర్థిస్తూ గావిట్స్ ఈ కింది విధంగా వివరించాడు.

"ఇటీవల గోధుమలు మొదలైన ఆహార పదార్థాలను అమెరికానుంచి సంపాదించాలని ఇండియా చేసిన ప్రయత్నాలు విఫలమైపోయినవి ఆసియా పరిస్థితులనుబట్టి భారత ప్రజల ఆహార సమస్యపట్ల అమెరికా సానుభూతి ఉన్నట్లు బుజువు కావటం అవసరం రాజకీయ పరంగా లేదా ఇతరవరకూ భారత ప్రధాని నెహ్రూ అమెరికా సహాయాన్ని స్వీకరిస్తాడు

ఇండియాకు సాంకేతిక సహాయం భారీ పెట్టుబడులు కూడా అవసరం ఈ అవసరాలను మనం కనిపెట్టి సానుభూతితో వ్యవహరిస్తే ఆసియాలో ప్రజా స్వామ్య సూత్రాలకు ఇండియా ప్రధాన మయిన అండగా నిలబడ గలదు సమితి పక్షంలో నిలిచి సామర్థంతో శాంతిని ఇండియా కాపాడుతుందో, లేక బలహీనమై కమ్యూనిస్టు జిత్తులకు ఎర అయి పోతుందో అన్న విషయం మనమీద ఆధార పడిఉంది"

## కార్పొరేషన్ ఆయవ్యయాలు

### కొత్త బడ్జెటులో దాదాపు 18 లక్షల లోటు

మదరాసు డిసెంబరు 24 కార్పొరేషన్ ఆర్థికస్థాయి సంఘమునకు కమిషనర్ సమర్పించిన కార్పొరేషను 1951 52 సంవత్సరము లోటుకు బడ్జెటులో రు 17 81 లక్షల తరుగు కనిపించు చున్నది

ఈ తరుగును పూడ్చుటకు కమిషనరు ఆస్తిపన్ను వృత్తి పన్నుని పెంచకుండు శిఫార్సు చేసిరి

కమిషనరు ప్రతిపాదనల సమగ్రంగా 1951 52 సంవత్సరము రు 15,70 380 ల తరుగుతో ప్రారంభి మౌతుంది ఆదాయం రు 1 94 78 310 లు ఖర్చు రు 1 96,84 810 లు లోటు రు 17 81 820 లుగ అందజేశారు

రివైజ్డు అంచనాల ప్రకారము ఆదాయము రు1 95,89 140లు వ్యయం రు 1 99 88 050లు రు 11,71 440 ల లోటుతో ప్రారంభి మవ ఎంవత్సరం రు 15 70 380 ల లోటుతో ముగియును

కమిషనరు బడ్జెటును సమర్పించుమూ ఇంకనూ ఈ వివరము లిచ్చిరి

1951 52 లో కొన్ని ముఖ్య పద్ధతుల క్రింద ఆదాయం (అంకెలు లక్షలలో ఇవ్వబడెను) ఆస్తిపన్ను (విద్యిపన్ను లేకుండా) 95 65 వృత్తిపన్ను 5 77 కంపనీల పన్ను 4 40 కలపపన్ను 1 50 వినోదములపన్ను 17 00, ఆస్తిమార్పుల పన్ను 9 00; ప్రకటనల పన్ను 1 35, మోటారు బళ్ళ బట్టము పన్ను క్రింద ప్రభుత్వమునుండి ముదరా 8 65 వాహనములు ఎక్కువుల పన్ను 2 15 మార్కెటు ఫీజులు 3 00 కసాయిశాల 1 75 మునిసిపలు స్థలములు, భవనముల అద్దె 2 50 అపాయకరమైన వృత్తుల లైసెన్సులు 8 50, భవనవినియోగాల లైసెన్సు ఫీజులు 2.50 అదనపు నీటిఎస్టిమేటు వార్జీలు 12 00 కొన్ని ముఖ్యఖర్చుల క్రింద ఖర్చు

ఋణముల తీర్మానమునకు 32 19 వడ్డీవృద్ధి పంథమునకు విరాళము 2 50 ప్రాథమిక విద్యానిధికి 5 00 పెన్షనులు వగైరా 2 77 కార్మికులకు దుస్తులు 1 00 సిబ్బంది ఖర్చు 41 53 మజూరీలు 41 56 వీధి ఎలకు మధ్యాహ్నిక భోజనం పథకాలు 2 00, విద్యాంధ్ర గృహనిర్మాణ మొదలగువానికి 2 32 కు అంచనా వేసిరి

ఆర్థికచిక్కులవున్నా కొన్ని ముఖ్యమైన సౌకర్యములు చేయకతప్పదు గనుక కొన్ని ముఖ్యమైన నిర్మాణములకు ఏర్పాటుచేయబడినవి రోడు వంతెనలు, కారిబాటలకు 26 29 ప్రజారోగ్యమునకు 61 42, నీటి సప్లయికి 13 59, మురుగు కాల్వలకు 17 67 దీపములకు 7 20

లోటుబడ్జెటు దృష్ట్యా రివిన్యూ నిధినుండి ఖర్చుపెట్టే కొన్ని భారీ నిర్మాణములకు లాంచనముగ రు 70 000 లు కేటాయించిరి

చేరీల అభివృద్ధి చిన్నయిళ్ల నిర్మాణము దుమ్ములేగని రోడ్లు వేయుట మొదలగు కార్యనిర్వహణకు ఈ సంవత్సరము నుండి రు 10 లక్షల చొప్పున మాడుదఫాలుగ 80 లక్షలు అప్పుచేయుటకు ప్రభుత్వమువారు కార్పొరేషనుకు అనుజ్ఞ యిచ్చినది

1951 52 లో ఇతర భారీ నిర్మాణములకొరకు అప్పు యివ్వవలెనని కార్పొరేషను ప్రభుత్వమువారిని కోరిరి

లోటును పూరించుటకుగాను కమిషనర్ కౌన్సిల్‌కు 

# తీరారంగం

## రాజమండ్రి టెన్నిస్ టూర్నమెంటు

రాజమండ్రి, డిసెంబరు 28: హిందూ జూనియర్ టెన్నిస్ టూర్నమెంటులో ఫలితము లిస్తున్నవి. పురుషులు సింగిల్సు — కె ఫీనుసింగ్ ఎస్ ఆర్ కె హెచ్ సీతారామరాజును ఓడించెను 6 4 6 4 కె కృష్ణకిశోర్, ఎస్ వి శేషగిరిరావును ఓడించెను 6-2, 6-3 — కె వెంకట్రామరెడ్డి ఎం ఎ అప్పారావును ఓడించెను 6 1 7-5 కె రామచంద్రరావు కె ఎస్ ఎస్ మూర్తిని ఓడించెను. 6-8 9 7 కె జానకిరామయ్య ఎం ఎ. ఆజంను ఓడించెను. 6 8 6-2 పురుషులు డబుల్సు — ఎ. వి. సత్యనారాయణ ఎ వి రామారావులు రావుబహదూర్ ఎ. రామారావు జానెర్ల వెంకటరావులను ఓడించారు 6 0 7 5 వెంకటరావు జట్టుకు లిటరరీ ఆసోసియేషన్ (బి) జట్టుపై 'వాకోవర్' వచ్చింది. ఎస్ వి. సత్యనారాయణ కె జానకిరామయ్యలు వి శంకరరావు, కె కృష్ణమూర్తులను ఓడించారు 6 3, 6 1 కె రామచంద్రరావు దత్తు అను గుడివాడ క్లబ్బుజట్టుపై 'వాకోవర్' వచ్చింది. వి అప్పారావు, వి గౌరీశంకర్‌లకు, కాకినాడ లిటరరీ ఆసోసియేషన్ (ఎ) జట్టుపై 'వాకోవర్' వచ్చింది. కె పాంబిశరావు కె ఫీనుసింగ్‌లకు, కాకినాడ లిటరరీ ఆసోసియేషన్ (కె) జట్టుపై 'వాకోవర్' వచ్చింది

### రంజీ ట్రాఫీ క్రికెటు

బొంబాయి, డిసెంబరు 28 రంజీ ట్రాఫీ క్రికెటు టూర్నమెంటులో బొంబాయిజట్టుకు మహారాష్ట్రజట్టుకు జరుగుతున్న క్రికెటు ఆట రెండవరోజున నేడు బొంబాయి జట్టు బాటింగుచేయుటం కొనసాగించి 8 వికెట్ల నష్టానికి 725 పరుగులుచేసి డిక్లేర్ చేశారు. ఫడ్కార్ 217 పరుగులుచేసి అవుటయినాడు. జి ఎస్ రామచంద్ 280 పరుగులతో అవుటుకాకుండా ఉన్నాడు. అనంతరం మహారాష్ట్రజట్టు బాటింగుచేయుట మారంభించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 48 పరుగులు చేశారు

### హైద్రాబాద్ మొదటి ఇన్నింగ్సు 308 పరుగులు

నాగపూర్‌లో హైదరాబాద్ జట్టుకు మధ్య ప్రదేశ్ జట్టు కు పరుగుతున్న రంజీట్రాఫీ క్రికెటు ఆటలో హైద్రాబాదు జట్టు మొదటి ఇన్నింగ్సులో మొత్తం 308 పరుగులుచేసింది. అలీ అబ్బాస్ 64 ఆరిఫ్ రాజాని 61 పరుగులు చేశారు తదనంతరం మధ్య ప్రదేశ్ రెండవసారి బాటింగు చేయుట మారంభించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి ఒక వికెట్టు నష్టానికి 46 పరుగులు చేసింది ఈ జట్టు మొదటి ఇన్నింగ్సులో 151 పరుగులు చేసియున్నది

### ఇంటర్ యూనివర్సిటీ క్రికెటు

ఇంటర్ యూనివర్సిటీ ఉత్తర ప్రాంత క్రికెటు టూర్నమెంటులో ఢిల్లీజట్టు తూర్పు పంజాబు జట్టు పోడించింది. ఢిల్లీ మొదటి ఇన్నింగ్సులో 271 రెండవ ఇన్నింగ్సులో 5 వికెట్లకు 220 పరుగులుచేసి డిక్లేర్ చేసింది! తూర్పు పంజాబు మొదటి ఇన్నింగ్సులో 240 రెండవ ఇన్నింగ్సులో 2 వికెట్లకు 41 పరుగులు చేశారు

### దిబ్రూఘర్‌లో దౌర్జన్యవాదులనే అనుమానంపై 68 మంది అరెస్టు

దిబ్రూఘర్ డిసెంబరు 23 దిబ్రూఘర్ పోలీసులు దౌర్జన్యవాదులన్న అనుమానంమీద దాదాపు 68 మందిని అరెస్టు చేశారు వీరిలో ఒక స్త్రీకూడా వుంది కొంతమంది దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న దౌర్జన్యవాదులుకూడా వున్నారు






Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press. No. 7 Thambu Chetty St. Madras

# రేడియో

## డిసెంబరు 25 సోమవారం

### విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7 15 ఎన్ కె పదంతిగోకిలం (రి) 7-30 మేడూరి వర లక్ష్మీ రావు వీణ 8 ఆంగ్లమున వా॥ 8 15 గీతావళి పున్నమ కె జానకి అవసరాల సత్యవతి

మ 1 చిత్రవాణి (రి) ఆ ప్నా దేశ్ అపూర్వసహోదరులు దేవత, గొల్లభామ గుణసుందరికథ బాలం, బడీబహన్, ఫీనిలే ఆజాద్, భాయ 1-30 ఆంగ్లమున వా॥ 1 40 హిందీలో వా॥ 1 50 తెలుగున వా॥ 4 వాద్యసంగీతం (రి) టి ఆర్ మహాలింగం వేణువు

సా 5-30 మద్రాసు (బి) వలె 6 ఆంగ్లమున వా॥ 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6 20 పున్నమ రాజనీతి అవసరాల సత్యవతి 6-30 గ్రామస్థుల కార్యక్రమం వృత్తిసంపద వైద్యానికి వైద్యుని ప్రసంగం నవ్యకావ్యపఠనము రచన కనిగొండల విశ్వేశులు, ప్రకటనలు, ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7 30 జంతుసమ్మేళనము కృష్ణస్వామయ్య కీర్తనలు. 7 45 మలయాళప్రసంగము 8 0 (ఎ) వలె 9-15 ఆంగ్ల ప్రసంగం 9 30 సంగీతోత్సవం 10-30 ముగింపు

### మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము. 7 30 కె ఎ కీతా వారాయణన్ 8 ఆంగ్లమున వా॥

మ 12-30 ఎన్ గోపాలకృష్ణన్ వేణువు 1 మహిళామండలి తమిళమున 1-30 ఆంగ్లమున వా॥ 1 40 హిందీలో వా॥ 1 50 ఫలితం సంగీతం (రి) 2 10 (బి) వలె 4 (బి) వలె 4 30 పాశ్చాత్య సంగీతం (రి)

సా 5-30 సంగీతోత్సవం ఎలెక్ట్రికల్ రికార్డింగు 6 ఆంగ్లమున వా॥ 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము ఆంగ్లమున 6 20 కె నీలకంఠ. 7 ఎన్ కె లైలాంబాళ్ 7 30 (ఎ) వలె 7 45 గీతమంజరి (రి) మోహిని కృష్ణభక్తి కమలాకుమారి హార్మోనియం మహాజన్ 8 సంగీతోత్సవం 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీపాటలు తమిళమున 9 30 (బి) వలె 10 30 ముగింపు

### మద్రాసు (బి)

ఉ 7-0 తెలుగున వా॥ 7-15 వి ఎన్ రాజయ్యంగార్ (రి) 7 30 (ఎ) వలె

మ 12 0 కార్మికుల కార్యక్రమం 12 30 (ఎ) వలె 1-0 గీతమాలిక (రి) 1 30 (ఎ) వలె 1 40 ఫలితంగీతం (రి) సరోజినీదేవి, నాగయ్య, శోహరా, ముఖేష్ 1-50 తెలుగున వా॥ 2-0 క్లారినెట్ విలయవిద్వాంసుడు. 2 15 టి ఆర్ పెరుమాళ్ 4 0 వి సుబ్బలక్ష్మి

సా 5-30 (ఎ) వలె 6 20 సాయంసంగీతం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం వృత్తిసంపద వైద్యానికి ప్రసంగం నవ్యకావ్యపఠనము. రచన కనిగొండల విశ్వేశులు, ప్రకటనలు ధరలు వాతావరణము. 7 0 తెలుగున వా॥ 7 15 గ్రామస్థుల కార్యక్రమం గీతావళి 7 30 జంతుసమ్మేళనము కృష్ణస్వామయ్య కీర్తనలు. 7 45 మలయాళప్రసంగము 8 0 (ఎ) వలె 9-15 ఆంగ్ల ప్రసంగం 9 30 సంగీతోత్సవం 10-30 ముగింపు

### హైద్రాబాద్

ఉ 7 0 తెలుగున వా॥ 7-15 నేటికార్యక్రమ సమీక్ష 7 20 రత్నమాలావారి 7 45 కదంబం (రి) 8 0 ఆంగ్లమున వా॥ 8 15 కర్నాటక సంగీతం 8 30 ఖయాల్ తుమ్రీ రుద్దిక్ హుస్సేన్ 8-50 గీత్ భజన్ సుశీలా కుందే

12 30 శోషవారా ఆక్తారీబాయ్ రి 1-0 మహిళా సమాజం శ్రీమతి ఆచారోగ్యం హాస్య రూపకం జనరాలి కలుపు రి గృహ సమస్యలు పేపకులు యజమానుల ప్రసంగం కార్య పఠనము 1 30 ఆంగ్లమున వా॥ 1 40 వాద్య వరం కి 1-50 తెలుగున వా॥

సా 5 30 కన్నడమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు, 6 20 ఖయాల్ తపాదర్ హుస్సేన్ 6 30 గీత్ సుశీలాకుందే 6 25 శ్రోతల పరిచయము 6 45 గ్రామసీమ గీతావళి తెలుగుపాప బెజవాడలో హాస్య రూపకం 7 0 తెలుగున వా॥ 7 15 గ్రామసీమ పూర్వ కవిస్మృతి పద్య పఠనము చేపల పెంపకము సంభాషణ విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము. 8 15 ఉర్దూలో ప్రసంగం 8 30 రత్నమాలావారి 9-0 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9 30 అప్ టపండ్ (రి) 10-15 ముగింపు

### ఇండియన్ ఫైనార్ట్సు సొసైటి సావనీర్

ఇండియన్ ఫైన్ ఆర్ట్సు సొసైటీవారి 18 వ దక్షిణ ఇండియా సంగీతి మహోత్సవ కార్యక్రమాలు స్యాగతో పన్యాసము, అధ్యక్షోపన్యాసములు ఎన్ సి పి రామస్వామి అయ్యర్, శ్రీ ఇ కృష్ణయ్యర్ కె వాసుదేవశాస్త్రి ప్రభృతులు సంగీతశుశ్రూషా బ్రాసిన వ్యాసాలు సంఘ పోషకులు యితర అధికార ప్రభృతుల చిత్రములుగల ఒక పావనామను మహోత్సవ సందర్భమున ప్రకటించియున్నారు

చెన్నరాష్ట్ర కళ తిలకాలాళ్ళ (ఆర్ ఎం ఎస్ ఉపాళ్ళు) ఎళ్ళుల ఈ 22 సమావేశమైనభారతివిద్వాత్ సర్దార్ పటేల్ అస్తమయానికి సంతాపం ప్రకటించారు

# నేపాలీబాబా యాత్రికుల వేలంవెర్రి

## 144-వ సెక్షన్ ప్రయోగ అంతర్యాన్ని వివరిస్తూ ఒరిస్సా ప్రధాని వివరణ

కటక్, డిసెంబరు 23 ఒరిస్సా ప్రధాన మంత్రి బాబాకృష్ణ చౌదరిగారు యివాళ యిక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ యింతవరకూ అధికారులకు అందిన రెక్కలను గమనించి వంతెట్టుకు రంటారై యాత్రికులలో రైల్వే స్టేషన్లయందు మరణించినవారు 424 మంది అనీ ఒరిస్సాలోని ఆసుపత్రుల్లో మరణించినవారు 350 మంది అనీ చెప్పారు శోడ్లపక్కల్లో చనిపోయిన వారి విషయం ప్రభుత్వం వారికింకా తెలియరాలేదని అన్నారు

అతిసారంతో సైతేసేమి కలరాతో సైతేసేమి బాధపడుతూ ఒరిస్సాలోని వివిధ ఆసుపత్రుల్లో చేరినట్టి రంటారై యాత్రికుల సంఖ్య మొత్తంమీద 1658 అని తెలిసింది

### నేపాలీ బాబాపై 144 సెక్షను

ఈ దివ్యౌషధాన్ని మరి యెవరికీ పంచకూడదంటూ నేపాలీ బాబాపై ప్రభుత్వం 144 వ సెక్షను ప్రయోగిస్తూ ఉత్తరవు చేసియుండడం కేవలమూ ఈ అంటు జాడ్యవ్యాప్తి వల్లనే, ఇది ప్రజా క్షేమాన్నికి బహు ప్రమాదకరంగా కనబడ బట్టేనని ఆయన చెప్పాడు కలరాపాడనూనీ వ్యాపించినటి ప్రాంతాలలోకి ప్రవేశింప రాదంటూ ప్రజలకు కూడా నిషేధాజ్ఞ జారీ అయింది

ఇటువంటి దివ్యౌషధాలను పంచడం ఇది కొత్తగాదనీ, ఇటువంటివి దేశంలో ఇంకా అనేకచోట్ల పంచకమవుతూనే ఉన్నాయనీ అటువంటి పంపకాన్ని ఆపడానికి చట్టమంటూ ఏమీలేదనీ ప్రజలకి కొంత కాలానికి బుద్ధివచ్చి క్రమేణా వారే వాటి కెగబాకటం మానివేస్తారని ప్రభుత్వంవారి తలంపనీ ఇంత వేలం వెర్రికి ప్రజ దిగుతు దని వారింపట్టుకు అనకోలేమనీ చౌదరిగారు చెప్పారు

ఆయన్ను ఇంకా ఇలాగన్నారు "తామే ర్పాటు చేసిన సంఘంవారు తమ పరిశోధనలు పూర్తిచేసి ఇదమిత్థంగా తేల్చేవరకూ ఎవరూ రంటారైకి పోవద్దని ఒరిస్సా ప్రభుత్వం వారు ప్రజలను ఎప్పటికప్పుడు పత్రికల మూలంగా సైతేసేమి, ప్రకటనలద్వారా సైతేసేమి విరక్తాహ పరుస్తూనే వచ్చారు యిపానుపూరంగా టీకాలు వేయడము నేది సెప్టెంబరు లగాయతూ ఆరంభింపబడింది నిర్బంధఫటీకాలు అమలుజరపడం రెండు కారణాలవల్ల సాధ్యపడలేదు మొదటిది యాత్రికుల్లో చాలామంది రోగిష్ఠులై యుండివారు వారిలో కొందరు చాలా ఎపరీతిస్థితిలోకూడా ఉండివారు రెండవది: వారంతా అదొక దివ్యౌషధమనే పవిత్ర భావనతో గుమికూడినవా రాయెను అటువంటి గాఢనిద్రావస్థం గలవారు ఈ టీకాకి మైన టీకాలకు అక్షేపిస్తారనే అభిప్రాయం అయినా పరవనని, అక్కడికి కొంత ఆరోగ్య సిబ్బందినిపంపించి ఆ యాత్రికుల్లో చాలామందికి, రంటారైగ్రామవాసులకూ తత్పరిసరాల వారికికూడా టీలయి వంత ముమ్మరపు టీకాలు వేయించడ మయింది ఆ ఊళ్ళోనూ, ఆ పరిసరాలాగల చెరువులూ చావులను ఎప్పటికప్పుడు మందుమాకులు చేర్చి శుద్ధిపరుస్తూనే వచ్చారు.

ఇప్పుడే మూ ఆశేల్లా ఒక్కటే — తమనీ ప్రాజ్ఞ అమలులోఉంటే ఈ రెట్టెలూ పూర్తి ఆయ్యేటప్పటికైనా ప్రజలకు పూర్తిగా బుద్ధి వచ్చి, ఇప్పుడేర్పడ్డ పరిస్థితిలాంటిది మరి జరగకుండా జాగ్రత్తపడతారని మేము మరి మరీ ఆశిస్తున్నాము"

### మలివార్తలు

పూరీ డిసెంబరు 23 ఈ మధ్యాహ్నం 12 గంటలవరికి రంటారై యాత్రికుల్లో కలరా బాధితులుగా అనుమానింపబడిన 408 మంది పూరీలోని ప్రభుత్వంవారి అంటురోగాల ఆసుపత్రిలో చేర్చబడినారు వారిలో 258 మంది రైల్వేసేమను ప్రాంతం నుంచి వచ్చిన వారుకాగా 146 మంది అసలు పట్టణంలో నుంచి వచ్చినవారు, వలసురుదగ్గరి పల్లెలనుంచి వచ్చినవారు

టీకాలు వేయడం ముమ్మరంగా సాగుతున్నది ఇంతమట్టకు 16 వేలమందికి పైగానే టీకాలు వేయడమయింది

కటక్, డిసెంబరు 23 ఒరిస్సా వైద్య కళాశాలకు సంబంధించిన అంటురోగాల వార్డులో మృతులైన రంటారైయాత్రికుల సంఖ్య ఈ రాత్రి 9 గంటలప్పటికి 171 కి పెరిగింది గత 24 గంటలలోనూ మరి 24 మంది కొత్తగా చేరారు దీంతో ఇక్కడ చేరినవారిసంఖ్య 64 అయింది ఇంతమటుకు 15% మంది చికిత్సానంతరం ఇండ్లకు పంపివేయబడినారు

### అఖిల భారత సర్జన్ల 12 వ వార్షిక సమావేశం

మద్రాసు డిసెంబర 23 అఖిల భారత సర్జన్ల సంఘ 12 వ వార్షిక సమావేశం డా॥ ఎస్ ఎస్ పరసింహన్ (మద్రాసు) గారి అధ్యక్షతను ఈ 30 నుంచి జనవరి 2 వరకు న్యూఢిల్లీ లేడీ హార్డింజ్ మెడికల్ కాలేజీలో జరుగనున్నట్లు ఆ సంఘ కార్యదర్శి ప్రకటించారు

### కొవ్వూరు

కొవ్వూరు, డిసెంబరు 22 స్థానిక ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో ఈ 21 వ తేదీ పంతులమ్మగారు అధ్యక్షతన సంతాప సభ జరిగింది సభికులు పటేల్ గారికి శ్రద్ధాంజలి సమర్పించారు.

# కొరియా యుద్ధవిరమణ ప్రతిపాదన

## కమ్యూనిస్టుచైనా నిరాకరణ అధికార ప్రకటన

లేక్‌సక్సెస్ డిసెంబరు 23 విశ్వరాజ్య సమితి కొరియా యుద్ధవిరమణసంఘం నేటి రాత్రి ఒక గంటవేళ సమావేశంజరిపి కొరియాలో యుద్ధం విరమించే విషయంలో చైనా విదేశాంగమంత్రి చౌ ఎన్ లై చేసిన ప్రకటన పూర్తిపాఠం" చేరినట్లు అధికారరీత్యా ప్రకటించింది

కమ్యూనిస్టుచైనా సమాధానం పెకింగు రేడియో నిన్నటిరోజున ప్రకటించిన విధంగానే ఉన్నదని ఆ ప్రకటనలో ఉన్నది

యుద్ధవిరమణ సంఘం తిరిగి రేపు సమావేశం జరపడానికి నిశ్చయించినట్లు కూడా ఆ ప్రకటనలో ఉన్నది

### కొత్తదాడులు జరగడానికి అవకాశం కల్పించడమే

లండన్ డిసెంబరు 23: కొరియాలండి అమెరికాబలాలు వైదొలగనంతకాలం యుద్ధ విరమణను అంగీకరించడంవల్ల కొత్తదాడులు జరగడానికి అవకాశం కల్పించి పెట్టవుతుందని పెకింగులోని కమ్యూనిస్టు వార్తాపత్రిక 'పీపుల్స్ డెయిలీ' నేడు వ్రాసింది

## "న్యూయార్కు టైమ్స్" వ్యాఖ్య

న్యూయార్కు, డిసెంబరు 23 కొరియా యుద్ధ విరమణ ప్రతిపాదనలకు కమ్యూనిస్టు చైనా పంపిన సమాధానం "విశ్వరాజ్యసమితి లొంగుబాటుకు మరణుల విధిస్తున్నా"దని "న్యూ యార్కు టైమ్స్" పత్రిక నేడు వ్యాఖ్యానించింది.

ఈ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది - "పెకింగు లక్ష్యము, ఆ లక్ష్యసాధనకై చైనా అనుసరించుచున్న విధానము స్పష్టమైనవి.

"స్వతంత్ర విశ్వకొరియా స్థాపనకు విశ్వరాజ్యసమితి కటుపడిఉన్నది మరొకవంక దురాక్రమణకు బహుమానాలు ఈయడానికి బ్రిటన్ అమెరికాలు అంగీకరించదనని ట్రూమన్ అట్లీలు ప్రకటించారు. కాని యుద్ధ విరమణకు అంగీకరించడానికి అట్టి బహుమానాలే కావాలని చైనావారుతున్నది!

"కమ్యూనిస్టుచైనా బ్రహ్మాండమైన సైన్యాలను యుద్ధానికి పంపింది అంతటి సైన్యబలం సమితికి లేకపోవడంచేతియుద్ధంలో తాత్కాలికంగా పరాజయం పొందవలసి వస్తుంది. అయినా, నైతికంగా అపజయం పొందవలసిన పనిలేదు నైతికంగా పోరాటం సాగించడానికి సమితి సన్నద్ధం కావాలి"

### పెకింగు ప్రతినిధివర్గం

ప్రాగ్ నుండి మాస్కోకు ప్రయాణం

ప్రాగ్, డిసెంబరు 23 లేక్‌సక్సెస్‌నుండి పెకింగుకు తిరిగి వెడుతున్న కమ్యూనిస్టు చైనా ప్రతినిధివర్గంవారు నేటి ఉదయం యిక్కడినుండి విమానంలో మాస్కోకు బయలుదేరారు

జనరల్ పూహీసియు చువాన్ ఈ ప్రతినిధివర్గానికి నాయకుడు వారు గతి బుధవారం నాడు లండన్ నుండి ఇక్కడికి చేరుకున్నారు

చెకోస్లావాకియా ప్రభుత్వ ఉన్నతాధికారులు తూర్పు యూరపుదేశాల ప్రతినిధులు విమానాశ్రయం వద్ద వారికి వీడ్కోలు నిచ్చారు.

### ఇందరు

బందరు, డిసెంబర్ 22 ఈ పట్టణంలో ఆరోగ్య వార నిర్వాహక సంఘం కీలా వాయక్ గారి అధ్యక్షతను ఈ 21 వ సమావేశ మైనారు ఏకేటా సరిగా జరగని ఆరోగ్య వారాలను విరమించమని విశ్వేశ్వర రావుగారు చేసిన ప్రతిపాదనపై చర్చలు జరిగినవి. మితి వ్యయంతో జనవరి 19 నుంచి 24 వరకు ఆరోగ్య వారం జరుపుటకు సభికులు నిశ్చయించారు

### అనకాపల్లి

అనకాపల్లి డిసెంబరు 22 పశ్చిమ బంగాల్ రాష్ట్ర ఆటవీశాఖమంత్రి ఎన్ డి నంజుదారుగారు ఈ 21 వ ఇక్కడికు వచ్చారు ఆసందర్భంలో ఏర్పాటైన సభలో వారు ఉపన్యసిస్తూ దేశరక్షణ దృష్ట్యా యువకుల కర్తవ్యాన్ని బోధించారు వారి ఉపన్యాసాన్ని కోగంటి సుబ్బరాజుగారు తెలుగు శాఖ మంత్రిగారు విశాఖ పట్టణానికి చెల్లారు

### విజయనగరం

విజయనగరం, డిసెంబరు 20 ఈ పురపాలక సంఘంవారు 20 వ ప్రత్యేక సమావేశమై పటేల్ మరణానికి సంతాపం తెలిపుచ్చారు 'భక్త సీతారామ స్వామిగారి అధ్యక్షత వహించారు ఆంధ్రరాష్ట్ర సినిమా ప్రేక్షక సంఘం హిందీ ప్రచార మండలి హోటల్ యజమానుల సంఘం ప్రత్యేక సంతాప సభలు జరిపారు.

# రష్యా శాంతినే వాంఛిస్తున్నదట

## పారిస్‌లో ఆండ్రీ విషిన్‌స్కీ ప్రకటన

పారిస్, డిసెంబరు 23: రష్యా శాంతినే వాంఛిస్తున్నదనీ, ప్రపంచంలో శాంతి సుస్థిరంగా నెలకొల్పడానికి చేయవలసినదంతా చేస్తుందనీ సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీవిషిన్‌స్కీ గతరాత్రి చెప్పినట్లు ఫ్రెంచి కన్సర్వేటివ్ పత్రిక 'లీఫిగారో' ఈ రోజున ప్రకటించింది

అమెరికాకు అండి ఇక్కడికి వచ్చిన విషిన్‌స్కీని 'లీఫిగారో' విలేఖరి సందర్శించగా ఆయన యిలా చెప్పాడు—"మీతో ఏమి చెప్పాలన్నా నాకు కష్టమే అయినా ఒకటిమాత్రం స్పష్టంగా చెప్పగలను విశ్వరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాలు నాకు సంతృప్తికరంగా లేవు చిరకాలం క్రితమే చైనాను గుర్తించి ఉండవలసినది"

శాంతిరక్షణ సాధ్యమని మీరు విశ్వసిస్తున్నారా అని ప్రశ్నించగా, "రష్యా నిశ్చయంగా శాంతినే వాంఛిస్తున్నదనీ, శాంతిరక్షణకై కృషి చేస్తుం"దనీ ఆయన సమాధానం చెప్పాడు.

కొరియా యుద్ధంపై చర్చలకు అగ్రరాజ్యచతుష్టయం సమావేశం జరిపే విషయం గురించి వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించాడు.

జర్మనీ పునరాయుధధారణ గురించి ప్రశ్నించగా, "ఈ విషయంలో రష్యా తన విధానం మార్చుకొనే అవకాశాలు లేవనీ కొలదికాలం క్రిందటివరకు శత్రుదేశంగా ఉన్న జర్మనీ పునరాయుధ ధారణ తలపెట్టడం ఆశ్చర్యకరంగా వున్న"దని విషిన్‌స్కీ వివరించాడు

తమ విలేఖరి ప్రశ్నించినప్పుడు కూడా కొరియా సమస్యపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించాడని "డెయిలీ మెయిల్" వ్రాసింది

ఆ సమస్య చాల క్లిష్టంగా వున్నదనీ దానిపై వ్యాఖ్యానించలేననీ ఆయన చెప్పాడు

## కమ్యూనిస్టుపరిభాషలో శాంతిఅంటేయుద్ధం

### జయప్రకాశ్ విమర్శ

లక్నో, డిసెంబరు 23 "కమ్యూనిస్టుల కలి సంప్రదాయంలో శాంతి అనగా యుద్ధం విమోచన ప్రస్తావనమనగా విధ్వంస విలయాలకు ఆహ్వానం" అని సోషలిస్టునాయకుడైన జయప్రకాశ్ నారాయణగారు యివాళ యిక్కడ చెప్పారు

ఆయన సోషలిస్టు లీగుయూజమాన్యవ జరిగిన ఒక విద్యార్థిసభలో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా చెప్పారు —

"కమ్యూనిస్టులు రాజకీయ పలీలకు బాగా అలవాటుపడ్డవారు బూర్జువాక్రసీని కెలకొల్పడానికి వారునిరంతరమూ పాటుపడుతుంటారు.

ప్రపంచంలో ఇప్పుడు జరుగుతున్న సంఘర్షణ కాపిటలిజమూ కమ్యూనిజములమధ్య కాదేకాదు. ఆ సంఘర్షణ జరుగుతున్నది రెండు రకాలయిన-డెమొక్రాటిక్ సోషలిజం కమ్యూనిస్టు జనలమ్ల ప్రపంచ భవిష్యత్తు దీనిపైనే ఆధారపడియున్నది"

### కమ్యూనిస్టు చైనాకు వియట్‌మిన్ రాయబారి

లండన్ డిసెంబరు 23 ఇండోచైనాలో వియట్‌మిన్ ప్రభుత్వం కమ్యూనిస్టు చైనాలో రాయబారిగా డాక్టర్ హోనేహోన్‌ను పంపినదని నేడు లండన్ చేరిన సవచైనా వార్తా సంస్థ వార్తలో ఉన్నది


మీరు మెక్లీన్‌తో వేడు పళ్లు తోముకున్నారా?

నోటిని పరిమళభరిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది

ఆమ్లాలను విరిచివేసి మీ ఇగుళ్లను సంరక్షిస్తుంది

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మొనర్చుతుంది

పళ్లకు రక్షణకవచం గాను అత్యావశ్యకమైయుండు దంతాలకు వాడి విశేషమైన రక్షణ నందించడం కూడా పేస్టు మీకు కావలసినదో మెక్లీన్ పెరాక్సైడ్ టూత్ పేస్టుని వాడండి

అనుకరించండి కళ్ళు కాని ఒక ప్రత్యేక మాత్రం ప్రకార తయారైన పెక్సిన్ కోడలోని అదనపు ఆమ్లాలను విరిచివేయడం వల్ల పాలిని తరిగి నడవడ్వారా దంతయాన్ని నివారిస్తుంది ద తోరణము మడుగు వరకే మరక మ త్రాలగిస్తుంది—పళ్లు ముత్యాలవలె మెరిసేటట్లు మెరుగు పెడుతుంది—ఇలా శుభ్రపరచడ తో పాటు నోటి—దుర్వాసనను తొలగిస్తుంది

నేడే మెక్లీన్స్ కొనండి




బి. ఎల్లియట్ అండ్ కో, లిమిటెడ్,
లండన్
లేత్ చక్కులు.
డ్రిల్లు చక్కులు
మిల్లింగ్ మెషిన్లు - U1 & U2 ½" డ్రిల్లింగ్ మెషిన్లు
14" బాండ్ కోత మెషిన్లు షీంగ్ మెషిన్లు
వైస్ బెండింగ్ మెషిన్లు పంచింగ్ మెషిన్లు
ఆంగిల్ బెండింగ్ మెషీనులు
స్టాకులు సిద్ధంగా వున్నవి
సోల్ డిస్ట్రిబ్యూటర్లు
రాలీస్ ఇండియా లిమిటెడ్,
డేర్ హౌస్, ఎస్ప్లనేడ్, మద్రాసు




Stronache

మీపొలమునకు ఇంటర్నేషనల్ ఏలతప్పక సరిపడును

ఇంటర్నేషనల్ మాత్రమే మీరు కోరుకొనుటకు 20 కి మించిన వివిధ సమానాలను యిచ్చును




ఇంటర్నేషనల్ ట్రాక్టర్లు మరియు ఉపకరణములు

ఏకైక దిగుమతిదారులు: వాల్కార్ట్ బ్రదర్స్

లోకా నం 45 115/116 ఆర్మీనియన్ స్ట్రీట్ మద్రాసు.

కూపన్

పటమున పటిపించిన ఎర్పాట్లనువలనితులను అవగాహన చేసికొన్నతరువాత పొమ్ము కి కావలిసిన ఉపకరణము ను ఏదికొనులలో నాకు వ హోదిచ్చుటకుగాను మీ ప్రతినిధిని మా పొమ్మను వ దర్శించగోరుచున్నాను యి దువ వనేను ఏవిధమైన ఒప్పందములోనుగాలేదు

పేరు _____

చిరునామా _____